**మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ కు అస్వస్థత**

హైదరాబాద్: కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ మంగళవారం అస్వస్థతకు గురైయ్యారు. సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన జరుగుతున్న సమావేశంలో ఛాతినొప్పి అంటూ ఒక్కసారిగా మధుయాష్కి గౌడ్ కూలబడిపోయారు. గమనించిన అధికారులు వెంటనే సచివాలయంలోని డిస్పెన్సరీలో తక్షణ వైద్యం అందించారు.



# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక




తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం


సూర్యాపేట | బుధవారం | 17-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:185 | పేజీలు: 4 | వెల: రూ.1/-




మాదకద్రవ్యాల ముఠాలపై కేంద్ర ప్రభుత్వం

## చర్యలు

- డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది విదేశీయుల బహిష్కరణ
- ఎన్‌సీబీ నివేదిక ఆధారంగా కేంద్ర హోం శాఖ నిర్ణయం
- జాబితాలో బంగ్లాదేశ్, నైజీరియా, మయన్మార్ దేశీయులు
- కొత్త వలస చట్టం నిబంధనల ప్రకారం బహిష్కరణ ప్రక్రియ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్16,(నిజం చెప్తుతాం)**

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను దేశం నుంచి బహిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం నా అధికారిక వర్గాలు వెల్లడించాయి.నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ బహిష్కరణ ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన అతిపెద్ద చర్యల్లో ఇది ఒకటిగా నిలవనుంది. డ్రగ్స్ స్మగ్లింగ్ నుంచి రవాణా వరకు వివిధ రకాల నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీయులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ సిద్ధం చేసింది.

తెలంగాణలో అసమర్థ పాలన

# కొనసాగుతోంది

- నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు
- మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆగ్రహం
- ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ఘటనలో మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేదని విమర్శ
- నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి మృతదేహాలను మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోయారు
- గతంలో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో ఆరుగురి మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్16,(నిజం చెప్తుతాం)**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి మృతదేహాలను మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో ఆరుగురి మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. నాలాల్లో బలి అయిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల నష్టపోయాయని ఆయన అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి కేటీఆర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ సీనియర్ నేతలు కేటీఆర్‌తో చర్చించారు. ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.



డెహ్రాడూన్‌లో

## క్లౌడ్ బరస్ట్

- డెహ్రాడూన్ శివార్లలో భారీ మేఘవిస్ఫోటనం, కుండపోత వర్షం
- సహస్రధార ప్రాంతంలో కొట్టుకుపోయిన ఇళ్లు, దుకాణాలు, వాహనాలు
- ప్రఖ్యాత టపకేశ్వర్ మహాదేవ్ ఆలయంలోకి చేరిన వరద నీరు

**సెప్టెంబర్16,(నిజం చెప్తుతాం)**

ఉత్తరాఖండ్‌లో మరోసారి ప్రకృతి బీభత్సం సృష్టించింది. డెహ్రాడూన్ శివార్లలో సంభవించిన భారీ మేఘవిస్ఫోటనం పెను విధ్వంసానికి కారణమైంది. సహస్రధార ప్రాంతంలో కుండపోతగా కురిసిన వర్షానికి ఆకస్మిక వరదలు పోటెత్తాయి. వరద ఉద్ధృతికి ఇళ్లు, దుకాణాలు, కార్లు కొట్టుకుపోయాయి. ఘటన జరిగినప్పటి నుంచి ఇద్దరు వ్యక్తులు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే రాష్ట్ర, జాతీయ విపత్తు స్పందన దళాలు (ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్) రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.



## ప్రజారోగ్యంతో చెలగాటమాడవద్దు

- ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్న షర్మిల
- ఏడాదిన్నరగా రూ. 2500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ
- ప్రైవేట్ బీమాతో ముడిపెట్టి పథకాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శ
- ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలని కాంగ్రెస్ డిమాండ్

**అమరావతి,సెప్టెంబర్16,(నిజం చెప్తుతాం)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని, పేదల ఆరోగ్య సంజీవనిగా ఉన్న ఈ పథకాన్ని "అనారోగ్యశ్రీ"గా మార్చిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ఆరోపించారు.నెట్వర్క్ ఆసుపత్రులకు ఏడాదిన్నర కాలంగా సుమారు రూ. 2500 కోట్ల బకాయిలు చెల్లించకపోవడమే ఇందుకు నిదర్శనమని ఆమె విమర్శించారు.

ఎంజీబీఎస్‌లో కొత్త పాస్‌పోర్ట్ ఆఫీస్‌ను ప్రారంభించిన

## మంత్రి పొన్నం ప్రభాకర్

- పాస్‌పోర్ట్‌ల జారీలో హైదరాబాద్ దేశంలోనే ఐదో స్థానం

- అమీర్‌పేటలోని కేంద్రం ఎంజీబీఎస్‌కు తరలింపు
- టోలీచౌకీలోని కార్యాలయం రాయదుర్గానికి
- తెలంగాణ వ్యాప్తంగా మొత్తం ఐదు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు ప్రజలకు సేవలందిస్తున్నాయి



**హైదరాబాద్,సెప్టెంబర్16,(నిజం చెప్తుతాం)**

నగరవాసులకు పాస్‌పోర్ట్ సేవలను మరింత సులభతరం చేసేందుకు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) మెట్రో స్టేషన్‌లో కొత్తగా పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని (పీఎస్‌కే) ఏర్పాటు చేశారు. తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ మార్పుతో నగరంలోని రెండు ప్రధాన పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల చిరునామాలు మారాయి.



చుక్కలనంటిన

## బంగారం ధర

- మొట్టమొదటిసారిగా రూ. 1.10 లక్షలు దాటిన తులం బంగారం ధర
- అంతర్జాతీయ ఉద్రిక్తతలతో పసిడికి భారీగా పెరిగిన డిమాండ్
- అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించనుందనే అంచనాలు

బంగారం ధర సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశీయ మార్కెట్లో మంగళవారం తులం (10 గ్రాములు) పసిడి ధర తొలిసారిగా రూ. 1,10,000 మార్కును దాటి జీవితకాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న బలమైన అంచనాల నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావించడంతో ధరలు ఆకాశాన్నంటాయి.



సీబీఎస్ఈ

## విద్యార్థులకు అలర్ట్

- 75 శాతం కంటే తక్కువ హాజరు ఉంటే పరీక్షలకు అనుమతి నిరాకరణ
- ఇంటర్నేషనల్ అసైన్‌మెంట్ల కోసమే ఈ నిర్ణయం
- పాఠశాలల్లో సీసీ కెమెరాలు కూడా తప్పనిసరి

**హైదరాబాద్,సెప్టెంబర్16,(నిజం చెప్తుతాం)**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) పరిధిలోని విద్యార్థులకు బోర్డు కీలకమైన నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఇకపై వార్షిక పరీక్షలకు హాజరు కావాలంటే విద్యార్థులకు కనీసం 75 శాతం అటెండెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు తీసుకున్న తాజా నిర్ణయాన్ని అధికారులు వెల్లడించారు.



అమెరికాలో చదువుల

## కల చెదిరింది

- 19 దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయాణ నిషేధం
- వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థుల ఉన్నత విద్యా కలలు భగ్నం
- అడ్మిషన్లు పొందినా వీసాలు రాక విద్యార్థుల తీవ్ర నిరాశ


**సెప్టెంబర్16,(నిజం చెప్తుతాం)**

అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలన్న వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థుల కలలు చెదిరిపోయాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇటీవల 19 దేశాలపై విధించిన ప్రయాణ నిషేధం వారి ఆశలపై నీళ్లు చల్లింది. ఏళ్ల తరబడి కష్టపడి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు సంపాదించినప్పటికీ, ఈ ఆంక్షల కారణంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి జారుకుంది.

# విద్యుత్ శాఖ ఏడీఈ అంబేడ్కర్ అరెస్టు

- విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ నివాసంలో ఏసీబీ సోదాలు
- రూ. 2.18 కోట్ల నగదు స్వాధీనం, అధికారుల అదుపులో ఏడీఈ
- హైదరాబాద్‌లో జీ+5 భవనం, ఖరీదైన ప్లాట్లు గుర్తింపు

**హైదరాబాద్,సెప్టెంబర్16,(నిజం చెప్తుతాం)**



తెలంగాణలో మరో అవినీతి అధికారి భాగోతం వెలుగులోకి వచ్చింది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో టీజీఎస్పీడీసీఎల్ అధికారి ఇంట్లో సోదాలు నిర్వహించగా భారీగా అక్రమాస్తులు బయటపడ్డాయి. ఏకంగా రూ. 2 కోట్లకు పైగా నగదును చూసి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులే ఆశ్చర్యపోయారు. హైదరాబాద్‌లోని ఇబ్రహీంబాగ్ డివిజన్‌లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీఈ)గా పనిచేస్తున్న అంబేద్కర్ అక్రమ మార్గాల్లో భారీగా ఆస్తులు సంపాదించారని ఏసీబీకి సమాచారం అందింది. దీంతో మంగళవారం ఉదయం ఆయనతో పాటు ఆయన బంధువులకు చెందిన మొత్తం 11 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ. 2.18 కోట్ల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# రజక ఫెడరేషన్‌కు పాలకవర్గాన్ని వెంటనే నియమించాలి






### - ఉచిత విద్యుత్ పెండింగ్ బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 16(నిజం చెపుతాం)తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం నిన్న జిల్లా కేంద్రం టీఎన్జీవో భవనంలో జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేషానికి రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి మదార్ హాజరై మాట్లాడుతూ...గ్రామాల్లో వృత్తి ఆధునికరణ ఉపాధి కల్పనకు మోడ్రన్ ధోబిఘాట్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తయిన హామీని నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదురూరు మదార్ విమర్శించారు.దోబిఘాటు స్థలాలను కాపాడటానికి పెండింగ్ ఉచిత విద్యుత్ బకాయి బిల్లును వెంటనే పూర్తిస్థాయిలో విడుదల చేయాలి ప్రత్యేకంగా ప్రహరి గోడలు నిర్మించాలని కోరారు.అదేవిధంగా వృత్తిదారులు కాలినడకన బట్టలు తీసుకురావడం మూలంగా మోపెడ్ వాహనాలు అందించాలని,రజక ఫెడరేషన్కు వెంటనే పాలకవర్గాన్ని నియమించాలని, బడ్జెట్ను విడుదల చేయాలని,అదేవిధంగా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి రుణాలను వెంటనే మంజూరు చేయాలని,నూతనంగా ఉచిత విద్యుత్ పథకం ఆన్లైన్ యాప్ ని తెరిపించి కొత్త వాళ్లకు కూడా కరెక్షన్లు ఇవ్వాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ...ఆలేరు మోత్కూర్ లో మోడరన్ దోబిఘాట్లు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని, అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ధోబిఘాట్లకు ప్రహరీ గోడ నిర్మించాలని, వాటికి అవసరమయ్యే నిధులు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని అదే విధంగా ఉచిత విద్యుత్ పథకంలో జిల్లావ్యాప్తంగా పెండింగ్ బకాయి బిల్లులు ఒక్కో వృత్తిదారుడుపై 30 వేల నుండి 80,000 వరకు బకాయిలు ఉన్నాయని, వెంటనే పెండింగ్ బకాయి బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు 50యేండ్లు పైబడిన వృత్తిదారులందరికీ పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామి అధ్యక్షతన జరగన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేమాన్ బాలరాజ్,జిల్లా సహాయ కార్యదర్శిలు వడ్డెమాను రవి,బొడ్డుపల్లి సతీష్,జిల్లా సలహాదారులు బాతరాజ్ యాదయ్య,ఎలిమినేటి నగేష్,జిల్లా కమిటీ సభ్యులు ఎలిమినేటి మురళీకృష్ణ,భువనగిరి శ్రీనివాస్,కూసంపల్లి సోమనర్సయ్య,పొన్నఉప్పలయ్య,వడ్లకొండ రమేష్,పేడకంటి లింగస్వామి,గరిసే నరసింహ,పహాడాల బిక్షపతి,దాల్శిరాము యాదగిరి కూసంపల్లి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు.



### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం సెప్టెంబర్ 16, (నిజం న్యూస్)మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ,సశక్తి అభియాన్ కార్యక్రమం పై, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు,సెప్టెంబర్ 17 నుంచి,అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ,సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని,విద్యాశాఖ అధికారి,సంక్షేమ శాఖ అధికారి,ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి,బీసీ,మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి,వైద్యుల ద్వారా..అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్,సర్వికల్ క్యాన్సర్,ఓరల్ క్యాన్సర్,అనేమియా,టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు.గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్,డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని,పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు.మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై, అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో..జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ,డిపిఓ వీరబు చ్చయ్య,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,ప్రోగ్రాం ఆఫీసర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన





### - భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకుందాం %-% కాసుల రవికుమార్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 16(నిజం న్యూస్)ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా లీడ్ గ్రంథాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల కోసం చిత్రలేఖన పోటీలు నిర్వహించగా, వారు ఓజోన్ పొర రక్షణపై తమ సృజనాత్మక ఆలోచనలను ప్రతిబింబించారు.నిర్వాహకులు కాసుల శోభా రవికుమార్ విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా లీడ్ గ్రంథాలయం వ్యవస్థాపకులు, విద్యావేత్త కాసుల రవికుమార్ మాట్లాడుతూ %-% "ఓజోన్ పొరను కాపాడకపోతే భవిష్యత్ తరాలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమైంది" అని పేర్కొన్నారు.మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, పునర్వినియోగ వస్తువులు వాడడం వంటి చర్యల ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.

# మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థినికి బంగారు పథకం

### - ఎంజీ యూనివర్సిటీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అందజేత



చౌటుప్పల్,సెప్టెంబర్ 16నిజం చెపుతాం ):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్స్ చదువుతున్న విద్యార్థిని బొమ్మకంటి పూజ డిగ్రీ స్థాయిలో బంగారు పథకం సాధించారు.నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఈనెల 15వ తేదీన నిర్వహించిన స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల ఆమె మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో అధ్యాపక బృందం మంగళవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు.బంగారు పథకం సాధించిన బొమ్మకంటి పూజను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం కళాశాల డైరెక్టర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని,ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు.క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి,అధ్యాపక బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి లో కుట్ర పూరితంగానే, యాజమాన్యం లాభాలు ప్రకటించడం లేదు..

రామగుండం సెప్టెంబర్ 16,(నిజం న్యూస్) కార్మిక వ్యతిరేకవిధానాలను నిరసిస్తూ..సెప్టెంబర్ 19 న ధర్నాలు..వాసిరెడ్డి సీతారామయ్య.సింగరేణి లో కుట్ర పూరితంగానే 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను యాజమాన్యం ప్రకటించడం లేదని,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జీడికె 11 వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని,మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం ఆగస్టు 24 న బోర్డు సమావేశం జరిపిందని,అందులో జరిగిన విషయాన్ని సెప్టెంబర్ 12 న హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో..జరిగిన స్ట్రక్చర్ సమావేశం లో కంపెనీ కి వచ్చిన లాభాలను ప్రకటించాలని,35 శాతం వాటా త్వరగా చెల్లించాలని,అదేవిధంగా గత సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్ లపై అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేయాలని అడిగితే, యాజమాన్యం సరైన సమాధానం చెప్పకుండా దాటవేసిందని,అందుకే అట్టి స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.గత గుర్తింపు సంఘం టి బి జి కే ఎస్ హయాంలో..ఆరేడు సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని,కార్మిక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని,ఏఐటియుసి సింగరేణి లో కోర్టు కు వెళ్లి ఎన్నికలు పెట్టించి,గెలిచిన తరువాత కార్మికుల పెండింగ్ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ, రెండు సార్లు డైరెక్టర్ ఫా స్థాయి స్ట్రక్చర్ సమావేశాల్లో..మరియు ఒక సారి సి అండ్ ఎండి స్థాయి జరిగిన సమావేశాల్లో చర్చ జరిగి కొన్ని డిమాండ్ లను అంగీకరించిన యాజమాన్యం,ఆరు నెలలు గడిచినా ఇంత వరకు వాటి అమలు కోసం సర్క్యులర్ లు జారీ లేదని,ఆయన ఆరోపించారు.




యాజమాన్యం మొండివైఖరి,కాలయాపన చేయడం వల్ల సింగరేణి లో కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని,సమస్యల పరిష్కారం కోసం పోరాటమే ఏకైక మార్గం అని ఏఐటియుసి భావించి సెప్టెంబర్ 19 న,సింగరేణి వ్యాప్తంగా..అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.కనుక సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో..పాల్గొని ధర్నా ను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఇంకా ఈ సమావేశంలో.. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు రంగు శ్రీను,ఎస్ వెంకట్ రెడ్డి,సిద్దమల్ల రాజు, సయ్యద్ సోహేల్,గండి ప్రసాద్,ఎం చక్రపాణి,చెప్యాల భాస్కర్,గోసిక మోహన్,కే.కనకరాజ్, ఎం.ఎ.గౌస్,నాయిని శంకర్,గొడిశల నరేశ్, జాన్ కెనడి, రియాజొద్దిన్,మానాల శ్రీనివాస్,బలుసు రవి, బండి మల్లేష్,దాసరి శ్రీనివాస్, బి.సమ్మయ్య,పొన్నం రంజిత్,ఉప్పులేటి తిరుపతి,దొడ్డిపల్లి రవి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం

### - కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

చౌటుప్పల్,సెప్టెంబర్16 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో 14 వార్డులో వారం రోజుల క్రితం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ గారి అన్న పబ్బు శివ స్వర్గస్తులయ్యారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమర్ గౌడ్ వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,మాజీ కౌన్సిలర్ సందగల్ల విజయసతీష్ గౌడ్,తోర్పునూరి రవి గౌడ్,చెరుకు రాజు గౌడ్,ఉడుగు నరసింహ గౌడ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి జిల్లా మరియు మండల కేంద్రాలలో ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు రెండు రోజులు బంద్

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్16: (నిజం చెపుతాం)భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో ఫ్లెక్సీ అసోసియేషన్ ఓనర్స్ సమావేశమై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్సీ ఇండస్ట్రీపై ఫ్లెక్సీ మెటీరియల్,కలర్స్, ముడి సరుకులపై జీఎస్టి విపరీతంగా పెంచడం జరిగింది. మరియు రవాణా ఖర్చులు కూడా విపరీతంగా పెరగడం చేత ఫ్లెక్సీ ఇండస్ట్రీపై మోయలేని భారం పడుతుంది. దీనిపై ఆధారపడినటువంటి అనేక మందిపై




ప్రత్యక్షంగా పరోక్షంగా ఇబ్బంది కలుగుతుంది. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ వారి ఆదేశానుసారంగా తేదీ 17,18 సెప్టెంబర్ బుధ, గురువారాలలో రెండు రోజులపాటు ఫ్లెక్సీ షాపులు బంద్ ప్రకటిస్తూ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. పోచంపల్లి మండల కేంద్రంలోని జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు వలందాస్ మహేష్ మరియు బోయిని పరమేష్ యాదవ్ గారు తదితరులు పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు.

# ప్రాణాల మీదకు ఉన్నా విద్యుత్ తీగలు

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్16:నిజం చెపుతాం)పోచంపల్లి మున్సిపాలిటీ,రేవణపల్లి పరిధిలో రెండువ వార్డు లక్ష్మీ నరసింహస్వామి కాలని రోడ్డునంబర్ రెండులో విద్యుత్ తీగలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలు ఆడుకునే ప్రాంతం,రద్దీగా ఉండే వీధి కాబట్టి ఈ పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది. వైర్లు అస్తవ్యస్తంగా,వేలాడుతూ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు.ఈ సమస్యపై స్థానిక అధికారులుకు, విద్యుత్ శాఖ వారికి పలుమార్లు ఫిర్యాదులు చేసినా,ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనివల్ల అధికారులు ప్రజల ప్రాణాలను నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.వర్షాకాలం సమయం కాబట్టి ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి, విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను,తీగలను సరిచేయాలి. ఇలాంటి నిర్లక్ష్యం వల్ల ప్రాణ నష్టం సంభవించకుండా చూడాల్సిన బాధ్యత స్థానికంగా ఉన్న



నాయకులు,విద్యుత్ శాఖ అధికారులదే. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# మున్సిపాలిటీ నూతన భవనాన్ని పరిశీలించిన చైర్మన్

జడ్చర్ల సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) మంగళవారం మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణం పరిశీలించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కోనేటి పుష్పలత చైర్ పర్సన్ , పాలాది సారిక వైస్ చైర్ పర్సన్ మరియు జి. లక్ష్మారెడ్డి మున్సిపల్ కమిషనర్ , విజయ భాస్కర్ రెడ్డి ఈ ఈ , కౌన్సిలర్స్ శ్రీ కోట్ల ప్రశాంత్ రెడ్డి , శ్రీ కుమ్మరి రాజు,శ్రీ సతీష్ కుమార్, రఘురాం గౌడ్ , సుంకసారి రమేష్, ఉమా శంకర్ గౌడ్ ,శ్రీమతి లత, ఉమారాణి,చైతన్య మరియు వెంకటేష్, నర్సింలు, భాస్కర్ రెడ్డి, రఘు, ఎర్ర ఆనంద్ నాయకులు పాల్గొన్నారు ఈరోజు 15,17,20 వార్డ్ లో డ్రైనేజీలను పరిశీలించడం జరిగినదినూతన భవనము త్వరగా అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించడం జరిగింది



# సాయుధ పోరాటం వల్లనే ప్రజలకు స్వేచ్ఛ,స్వాతంత్య్రం లభించింది






రామగుండం సెప్టెంబర్ 16, (నిజం న్యూస్) సాయుధ పోరాటం గురించి మాట్లాడే హక్కు బిజేపి కి లేదు.. తెలంగాణ సాయుధ పోరాటం వల్లనే ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్య్రం లభించిందని,సాయుధ పోరాట చరిత్ర ను పాలకులు వక్రీకరిస్తున్నారని, తెలంగాణా సాయుధ పోరాటం గురించి మాట్లాడే హక్కు బిజేపి కి లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.మంగళవారం సింగరేణి ఆర్జీ-1లోని జిడికె -11 వ ఇంక్లైన్ లో.. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లతో కలిసి, మాట్లాడుతూ...సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం ల మధ్య జరిగిన సంఘర్షణ చిత్రీకరించి,వక్రీకరించి సాయుధ పోరాటాన్ని హైజాక్ చేయడానికి బిజేపి కుట్ర పన్నుతుదని ఆయన ఆరోపించారు. నైజాం పాలనలో..ప్రజలపై భూస్వాముల అరాచకాలు, ఆగడాలను అరికట్టడానికి కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,ఆరుట్ల రామచంద్రారెడ్డి తదితర నాయకులు సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చారని,ఆ పోరాటంలో..ప్రజలు ఆయుధాలు చేతబట్టి, భూస్వాముల మెడలు వంచి వేల ఎకరాల భూమిని పేదలకు సిపిఐ పార్టీ పంచిందని,ఆయన పేర్కొన్నారు.ఈ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్ట్ లు నేల కొరిగారని ఆయన అన్నారు.ఇంతటి సాహసం, అమరత్వం తో కూడిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ను బిజేపి హిందూ,ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి,భవిష్యత్తు తరాలకు తప్పుడు చరిత్రను అందిస్తే, తెలంగాణ ప్రజలు సహించారని,ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ అంతం కోసం జరిగిన సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా..తీసుకుని ప్రజా సమస్యల పై సిపిఐ అనేక పోరాటాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో..సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్,నగర కార్యదర్శి కనకరాజు లతో పాటు,ఏఐటియుసి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓజోన్ పొర సమస్త జీవరాశికి రక్షణ కవచం భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకుందాం

ఏటూరు నాగారం సెప్టెంబర్ 16(నిజం న్యూస్) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో " ప్రపంచ ఓజోన్ దినోత్సవం" పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక మాట్లాడుతూ సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి ఓజోన్ పొర జీవరాశిని రక్షిస్తుందని పేర్కొన్నారు. అనంతరం రసాయన శాస్త్ర విభాగాధిపతి భారతి మాట్లాడుతూ ఓజోన్ పొర క్షీణత వల్ల ఏర్పడే ప్రభావాలు మరియు నిరోధక చర్యలు వంటి వాటిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓజోన్ పొరను వివరిస్తూ విద్యార్థులు నమూనాలు, చాట్స్ తయారు చేసి వాటిని గురించి వివరించారు. కార్యక్రమంలో అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ డి.నవీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, ఐక్యుఏసి




కోఆర్డినేటర్ డాక్టర్ పి.జ్యోతి, మహిళా సాధికారత విభాగము కన్వీనర్ శ్రీమతి కనీస్ ఫాతిమా, భావన, శ్రీకాంత్, భాస్కర్, శ్రీధర్, జీవ వేణి, శేఖర్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అందుబాటులోనే ఉంటా అధైర్య పడవద్దు



**- గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి**

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 16 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామ లో లక్ష్మీ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాంకుడోత్ బిక్కు కొద్దిరోజుల క్రితం చెయ్యి విరిగిపోగా వారిని పరామర్శించి అధైర్య పడవద్దని అందుబాటులో ఉంటానని భరోసా కల్పించినగూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి గారు గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ వెంగంపేట మాజీ సర్పంచ్ కట్ల విష్ణు భవాని మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు కందికట్ల బిక్షపతి సొసైటీ డైరెక్టర్ కత్తి కృష్ణ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు కొర దేవ నూనావత్ శీను వెంకన్న దోమ సతీష్ వాంకుడోత్ సురేష్ వాంకుడోత్ మాలు దారావతు ఉపేందర్ బానోతు కోబుల్ నూనావత్ రామ తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు ఎక్కువ.. టీచర్లకు జీతాలు తక్కువ

జడ్చర్ల సెప్టెంబర్ 16, (నిజం చెపుతాం) ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు తగ్గించి పేద విద్యార్థులను ఆదుకోవాలిటీచర్లకు వారి శ్రమకు తగిన వేతనాలివ్వాలిట్రిపుల్ ఐటీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలిప్రైవేట్ టీచర్లసమస్యనుఅసెంబ్లీలో కూడా లేవనెత్తుతావిద్యా ప్రమాణాల పెంపు కోసం కృషి చేస్తాఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ జడ్చర్లలో ఘనంగా ప్రైవేటు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు ఎక్కువగా ఉంటాయని, అయితే ఆ పాఠశాలల్లో పని చేసే టీచర్లకు మాత్రం జీతాలు చాలా తక్కువగా ఉంటాయని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రైవేటు టీచర్ల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని వారి సమస్యలను అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. మార్కులు తక్కువ ఉంటే ఎవరు సిఫార్సు చేసినా ట్రిపుల్ ఐటీలో సీట్లు రావని, అందుకే విద్యార్థులు కష్టపడి చదివి మార్కులు తెచ్చుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీని సద్వినియోగం చేసుకోవాలని హితవు చెప్పారు.మంగళవారం జడ్చర్ల కేంద్రంలోని చంద్ర గార్డెన్ లో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలలఉపాధ్యాయులకు జే ఆర్ ఎస్ ఎం ఎఅవార్డు ప్రదానోత్సవ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ,"గురువే గోవిందుడు ఉపాధ్యాయుడే భవిష్యత్తుకు మార్గదర్శి. ఒక వైద్యుడు ఒక్క రోగిని కాపాడతాడు, ఒక ఇంజనీరు ఒక్క ప్రాజెక్టు నిర్మిస్తాడు కానీ ఉపాధ్యాయుడు ఒక తరాన్ని తీర్చిదిద్దుతాడని" కితాబిచ్చారు. టీచర్లు అందిస్తున్న జ్ఞానం వల్లే సమాజం



అభివృద్ధి దిశగా సాగుతోందని చెప్పారు. నేటి పిల్లలు భావి భారత పౌరులుగా ఎదగడానికి కారణం గురువులు మాత్రమేనని పేర్కొన్నారు. టీచర్లు ఏడాదిలో 365 రోజులు కూడా పని చేస్తారన్నారుపాఠశాలలో చదువుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. కటాఫ్ కంటే తక్కువ మార్కులు వచ్చినప్పుడు ఎమ్మెల్యే కాదు కదా సీఎం చెప్పినా ట్రిపుల్ ఐటీలో సీటు రాదని, అందుకే విద్యార్థులు కష్టపడి చదువుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించాలని హితవు పలికారు. రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాలను అందరితో కలిసి ఘనంగా నిర్వహించుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని చెప్పారు. కాగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి, స్థానిక కౌన్సిలర్ లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల బహిరంగ వేలం వాయిదా

జడ్చర్ల సెప్టెంబర్16 (నిజం చెపుతాం)
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని చికెన్/మటన్/చేపల షాపుల నుండి 2025-26 సంవత్సరమునకు అనగా తేది 14.09.2025 నుండి 13.09.2026 వరకు వచ్చే వ్యర్థాలను తీసుకొనుటకు గాను పురపాలక చట్టం-2019 ను అనుసరించి 11.09.2025 నాడు నిర్వహించు బహిరంగ వేలం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగినది. అట్టి వేలమును తిరిగి తేదీ: 18.09.2025 గురువారం రోజున ఉదయం 11.00 గంటలకు నిర్వహించుటకు నిర్ణయించనైనది. కావునా ధరఖాస్తుదారులు సంబందిత వివరాలతో బహిరంగ వేలములో పాల్గొనగలరు. అని కమిషనర్ తెలియజేశారు

# సూర్యాపేటలో జరుగు పి వై ఎల్ రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**- పి వై ఎల్ నాయకుడు ఇర్రి రవి వెల్లడి.**

గార్ల, సెప్టెంబర్ 16, నిజం న్యూస్: - ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులు సూర్యపేట జిల్లా కోదాడ లో సెప్టెంబర్ 25,26 తారీకులలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా పి వై ఎల్ సహాయ కార్యదర్శి ఇర్రి రవి విలేకరుల సమావేశంలో తెలిపారు.నిర్మాణం, పనివిధాని, బండారి ఐలయ్య, పి వై ఎల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు,కామ్రేడ్ వేములపల్లి వెంకట్రామయ్య, న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, జాతీయోద్యమం లో యువకులపాత్ర, మధు, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, నిరుద్యోగ సమస్యకామ్రేడ్ గౌని ఐలయ్య పి వై ఎల్ మాజీ రాష్ట్ర నాయకులు,మతం ఫాసిజం-అంబటి నాగయ్య విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. ఈ శిక్షణ తరగతులలో




సుమారు వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటారని, కావున శ్రేయోభిలాషులు విద్యావంతులు రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయవలసిందిగా, జిల్లా పివైఎల్ నాయకులు,ఇర్రి రవి తెలిపారు.

# 108 అంబులెన్సులపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఈఎంఈ బత్తిని మహేష్

కొత్తగూడ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 16(నిజం న్యూస్)108 అంబులెన్సులపై ఈఎంఈ బత్తిని మహేష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని సదుపాయాలను పరిశీలించి, ఈఎంటీలకు తగు సూచనలు చేశారు. పీసిఆర్ డాక్యుమెంటేషన్ విషయంలో జాగ్రత్త వహించాలని, ప్రీ హాస్పిటల్ కేర్ సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రతి కేసులో ఈఆర్‌సీపీ అడ్వైజ్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. అంబులెన్స్‌లోని ఎక్విప్మెంట్ ప్రతిరోజూ సరిగా ఉన్నాయో లేదో, ఆక్సిజన్ సిలిండర్లు సక్రమంగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. డ్యూటీ విషయంలో హ్యాండ్ ఓవర్, టేక్ ఓవర్ సక్రమంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. పైలట్లకు అంబులెన్స్ మెయింటెనెన్స్‌పై అవగాహన కల్పిస్తూ, కేసు రాగానే 30 సెకన్లలో వాహనం



బయలుదేరేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా 1962, 102 వాహనాలను కూడా పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీలు పోరిక దస్రు నాయక్, బుచ్చిరెడ్డి, రవి, పైలట్లు గోవర్ధన్, ఫక్రుద్దీన్, సందీప్ పాల్గొన్నారు.

# బిజెపి మీడియా సమావేశం

జడ్చర్ల సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం )భారతీయ జనతా పార్టీ జడ్చర్ల శాఖ సెప్టెంబర్ 17, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ బీజేపీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నందనం దివాకర్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి హాజరయ్యారు.విలేకరులను ఉద్దేశించి నందనం దివాకర్ మాట్లాడుతూ నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు తీవ్ర అణచివేతకు గురయ్యారని,స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కూడా నిజాం రాజు విలీనం చేయడానికి నిరాకరించడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడ్డారని,రజాకార్ల అరాచకాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాయని,చివరకు భారత సైన్యం "ఆపరేషన్ పోలో" ద్వారా నిజాం సైన్యాన్ని ఓడించి, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిందని,ఆ విధంగా తెలంగాణ ప్రాంత ప్రజలు నిజాం మరియు రజాకార్ల అణచివేత నుండి విముక్తి పొందారని వివరించారు.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు



బాలకృష్ణ, పట్టణ ఇన్చార్జి బాలవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, బీజేపీ సీనియర్ నాయకులు సామల నర్సింలు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి, పట్టణ కార్యదర్శి వెంకట్, అధికార ప్రతినిధి బుక్క నవీన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, జనరల్ సెక్రెటరీ నాగసాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఎస్.సి. మోర్చా అధ్యక్షులు జగదీష్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మురళి కృష్ణ, సోషల్ మీడియా ఇన్చార్జ్ క్రాంతి %ఌ% మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నగర రోడ్లపైకి పశువులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

రామగుండం సెప్టెంబర్ 16, (నిజం న్యూస్) అదనపు కలెక్టర్,జే. అరుణశ్రీరోడ్లపై సంచరిస్తున్న పశు వులతో..ప్రమాదాలు సంభవిస్తున్న%శీ%దున,జిల్లా కలెక్టర్ %ఌ% రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి జారీ చేసిన ఆదేశాల మేరకు,వాటిని గోశాలకు తరలించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)%ఌ% కమిషనర్(ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.మూడు రోజుల్లోగా,యజమానులు తమ పశువులను తోలు కెళ్లాలని ఆ తరువాత రోడ్లపై సంచరిస్తున్న వాటిని గోశాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు.పశు ఓవులను తిరిగి అప్పగించడం కుదరదని తెలిపారు. కావున



పశువుల యజమానులు సహకరించి రోడ్లపైకి తమ పశువులు రాకుండా..జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# సమ్మెలో కార్మికులు, విద్యార్థులే వంట చేసుకుంటున్న వైనం

**- సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 16: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో ఉన్న ఎస్టీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కార్మికుల సమ్మె మూలంగా భోజనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా వారు సమ్మె చేస్తున్నారని, అయినా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు సమ్మె చేస్తున్నందున పాఠశాల వార్డెన్ తాత్కాలిక కార్మికులను నియమించి వంట చేపించాల్సి ఉండగా, వార్డెన్ పట్టించుకోక పోవడం మూలంగా విద్యార్థులే వంటలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు కార్మికులకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాల్సిఉండగా అప్పటి బిఆరెస్ ప్రభుత్వం జీవో 3364 తీసుకువచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వం అట్టి జీవో ను అమలు పరచాలని చూస్తుందని తద్వారా



కార్మికుల వేతనాలు భారీగా తగ్గుతున్నాయని, వెంటనే అట్టి జీవో ను నిలిపి వేసి, యధావిధిగా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, సమ్మె పూర్తి అయ్యే వరకు తాత్కాలిక వంట కార్మికులను నియమించి విద్యార్థులకు సమయానికి భోజనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..ఈ సమావేశంలో ఏఐసిసి టియు జిల్లా కార్యదర్శి కన్నూరి డానియేలు, యువైఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రెండు విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయండి

**- సిపిఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 16( నిజాం న్యూస్) ఈ నెల 24న బయ్యారంలో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ విలీన సభ పోస్టర్ ను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల సిపిఐ ( ఎంఎల్)న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం ఎదుట ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా సిపిఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య మాట్లాడుతు దేశంలో ప్రజలను విభజించి పాలించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని అన్నారు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందుత్వ ఫాసిజం పేరుతో ప్రజల మధ్యన మతకల్లోలం సృష్టిస్తూ మైనాటి వర్గాల హక్కులకి భంగం కలిగిస్తున్నాయని ఆయన అన్నారు దేశంలో జరుగుతున్న అన్యాలను,అక్రమాలను ప్రశ్నించే వాళ్ళపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలకు, ప్రజలకు రక్షణ గా ఉన్న విప్లవ కారులను ఎన్ కౌంటర్ పేరుతో హత్యలు చేస్తుందని అన్నారు. ఈదేశంలో ప్రశ్నించే గొంతుకులను తొక్కి పడుతూ మాట్లాడే హక్కు లేకుండా ప్రభుత్వం చేయాలని చూస్తోందన్నారు అందుకనే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న విప్లవ సంస్థలు ఐక్యం కావాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని అన్నారు. సిపిఐ ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ ( ఎంఎల్)న్యూ డెమోక్రటిక్ రెవల్యూషనరీ పార్టీలు విలీనం అవుతున్నాయని ఇకనుండి రెండు విప్లవ సంస్థలు సిపిఐ ( ఓనాయకులు %యాఖ%. మదార్. బండపల్లి వెంకటేశ్వర్లు.కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి. జాటోత్ బిక్షపతి. హెచ్చు యాకయ్య. %యా% కవిత. సట్ల యాకయ్య సుమన్. గణేష్. వీరన్న. ఎడ్ల మల్లయ్య. నర్సిరెడ్డి,తది తరులు పాల్గొన్నారు.

# రైల్వే నాలుగో నెంబర్ ప్లాట్ఫారం నిర్మించాలి



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 16( నిజాం న్యూస్) పట్టణ కేంద్రంలోని రైల్వే నాలుగో నెంబర్ ప్లాట్ఫారం నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైల్వే అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది మంగళవారం రోజు మహబూబాద్ రైల్వే స్టేషన్ సందర్శన విచ్చేసినటువంటిరైల్వే సేఫ్టీ కమిషనర్ మాధవి, డిఆర్ఎం గోపాలకృష్ణ గారు విచ్చేయగా వారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సుర్నపు సోమయ్య గారు మాట్లాడుతూ మహబూబాద్ పట్టణం రెండు భాగాలుగా పాత బజార్ కొత్త బజార్ గా విడిపోయి ఉన్నది దానిలో రైల్వే స్టేషన్ ఉన్నది కావున రైల్వే స్టేషన్లో మూడే ప్లాట్ఫారం ఉండడం వలన అటువైపు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అదేవిధంగా మూడవ లైన్ పనులు నెమ్మదిగా జరగడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అదేవిధంగా మహబూబాద్ జిల్లా కేంద్రంగా ఉండడం వలన చుట్టుపక్కల పరిసర ప్రాంత రవాణా సౌకర్య కొరకు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో ఆశ్రయించాల్సింది కాబట్టి మహబూబాబాద్ లో వందే భారత్ ఎక్స్ప్రెస్, గరీబ్ రథ్ తోపాటు ప్రజల అవసరాలకు సరిపడు రైల్వేలను ఆల్టింగ్ ఇవ్వాలని కోరారు అదేవిధంగా, అదనపు టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని, ఎంట్రెన్స్ ఒకటే ఉండడం వల్ల రైళ్లు వచ్చి వెళ్ళు సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున ఎంట్రెన్స్ను పెంచాలని కోరారు చేశారు, అధికారులు స్పందించి నాలుగో నెంబర్ ప్లాట్ఫారం ఏర్పాటు చేయాలని, మూడో లైన్ పనులు త్వరగా ముగించాలని మౌనిక సదుపురి కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్, సమ్మెట రాజమౌళి, రావుల రాజు, చీపిరి యాకయ్య, చాగంటి భాగ్యమ్మ, హేమ నాయక్, బానోత్ వెంకన్న, గౌన వెంకన్న తోట శ్రీనివాస్, మహమ్మద్ రజాక్, మందుల మహేందర్ పులిగుజ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# కొత్త రైళ్లకు హాల్టింగ్ అండర్ పాస్ లను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన






**- కొత్త బజార్ వైపు 4వ లైన్ రైల్వే ప్లాట్ఫారం నిర్మించాలని,,**
**గతంలో 2014లో మంజూరైన కొత్త మరో ఆర్ఓబి నిర్మించాలి**
**- అనంతరం సేఫ్టీ కమిషనర్ డిఆర్ఎం లను సిపిఐ ప్రతినిధి బృందం కల్వకుంట అడ్డుకున్న రైల్వే పోలీసులు వాగ్వాదం**
**- సిపిఐ ఆందోళనలకు సంఘీభావం తెలిపి స్వయంగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**
**- వాగ్వాదం అనంతరం రైల్వే సేఫ్టీ కమిషనర్ మరియు డిఆర్ఎమ్ లకు వినతి పత్రాలు అందజేత**
**- రైల్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి**

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్,16 (నిజం న్యూస్(మంగళవారం జిల్లా కేంద్రంలో కొత్త బజార్ వైపు రైల్వే ప్లాట్ఫారం నిర్మించాలని కొత్త రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని అండర్పాస్లను అభివృద్ధి చేయాలని రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ స్థానిక శ్రీనివాస థియేటర్ సెంటర్లో నిరసన ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వయంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆందోళనకు సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మానుకోట పర్యటనకు వచ్చిన సేఫ్టీ కమిషనర్ గారికి మరియు డిఆర్ఎం గారికి రైల్వే సంబంధిత సమస్యలపై వినతి పత్రం ఇవ్వడానికి వచ్చిన సిపిఐ బృందాన్ని అక్కడున్న రైల్వే పోలీసులు కలవకుండా అడ్డుకోనగా తీవ్ర వాగ్వాదం జరిగింది వాగ్వాదం అనంతరం ఎట్టకేలకు రైల్వే సేఫ్టీ కమిషనర్ మరియు డిఆర్ఏలకు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్యంగా కొత్త బజార్ వైపు ప్రయాణికులకు ప్లాట్ఫాం లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన ప్లాట్ఫార్మ్ నిర్మించి కొత్త బజార్ ప్రయాణికులకు ముఖ్యంగా వృద్ధులకు వికలాంగులకు మహిళలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పెరుగుతున్న జనాభా మేరకు కొత్త ఎక్స్ప్రెస్ రైలకు హాల్టింగ్ ఇవ్వాలని ఎక్స్ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా కొరివి రిక్వెస్ట్ దగ్గర ఉన్న అండర్పాస్ మరియు సిగ్నల్ కాలనీ దగ్గర ఉన్న అండర్ పాస్ ను మరమ్మతులు చేసి అభివృద్ధి చేయాలన్నారు 2014లోనే మంజూరైన నూతన ఆర్ఓబిని తక్షణమే నిర్మించాలని కోరారు ఈ సందర్భంగా స్పందించిన డిఆర్ఏ సమస్యలన్నీ పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ వేసేపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ నక్క నాగార్జున గాదం శ్యాం ప్ర ఎండి మహమూద్ ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ వంకాయలపాటి చిరంజీవి మంద శంకర్ గాదం శ్యాంప్రసాద్ యాదవ్ తోట రమేష్ గార రవిచంద్రబోస్ డి రమేష్ బల్లెం శ్రీకాంత్ తోట రవి తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాయకుల గూడెం స్టేజి వద్ద చెట్లు పొదలు తొలగింపు

**- ఎస్సై బి గిరిధర్ రెడ్డి**

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 16 నిజం చెబుతాం గూడూరు మండలం జగన్ నాయకులగూడెం స్టేజి వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని పై అధికారుల సూచన మేరకు జగన్నాయకులగూడెం క్రాస్ రోడ్ వద్ద నేషనల్ హైవే 365 రోడ్డుకు ఇరువైపులా పొదలు మరియు పిచ్చి మొక్కల వల్ల రోడ్డు క్రాస్ అయ్యే క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడం వల్ల పలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని డోజర్ సాయంతో పొదలను పిచ్చి చెట్లను తొలగించినట్లు ఎస్సై బి గిరిధర్ రెడ్డి తెలిపారు.



# శ్రీశ్రీశ్రీ శివ మహాదేవ దేవాలయం నూతన ట్రస్టు కమిటీ ప్రమాణ స్వీకారం





**- చైర్మన్ గా బండమీది ఎల్లయ్య**

చౌటుప్పల్,సెప్టెంబర్16(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజి గూడం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివ మహాదేవ దేవాలయం నూతన ట్రస్టు కమిటీ ప్రమాణా స్వీకారం నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ శివ మహాదేవ దేవాలయ చైర్మన్ గా బండమీది ఎల్లయ్య మరియు ధర్మకర్తలు బోసి అన్నపూర్ణ,బాతరాజు యాదయ్య,మందొరి నరేష్,చెరుకు సాయిబాబా,ఎక్స్ అఫీషియ మెంబర్ దొంతరబోని నరసింహ లను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నిఖిల్,ఆందోల్ మైసమ్మ దేవాలయం జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డిలు దేవాలయ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ధర్మకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బి.ఎన్.రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్ లు ఉబ్బు వెంకటయ్య,, ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మోగదాల రమేష్ గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ బండిమీద మల్లేషం,మాజీ సర్పంచ్ ఊదర నరసింహ,ఎర్రగోనీ లింగస్వామి,కళ్లెం దయాకర్ రెడ్డి,తోర్పునురి శ్రీకాంత్ గౌడ్,బండమీద వెంకటేష్,ఎర్రగోనీ లింగస్వామి,మందోరి సురేష్,ఊదర నరసింహ,ఉదరి బుచ్చయ్య,పర్నే ధర్మారెడ్డి,ఎర్రగోనీ నవీన్,వలందస్ సతీష్,తీగల రాజు,బండారి ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లగూడెం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





ఆలేరు సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ సోమవారం ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ ముందుగా అంగన్వాడీ రిజిస్టర్ను పరిశీలించి,ఎంతమంది చిన్నపిల్లలు,బాలింతలు,గర్భిణీలు నమోదు అయ్యారో అడిగి తెలుసుకున్నారు. వారు ప్రతిరోజు అంగన్వాడీకి హాజరవుతున్నారా?వారికి భోజనం,పాలు,గుడ్లు క్రమం తప్పకుండా అందుతున్నాయా?అని సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు?తరువాత ఒక గర్భిణి మహిళతో స్వయంగా ఫోన్లో మాట్లాడి మీకు భోజనం,పాలు సమయానికి అందుతున్నాయా?ప్రతినెలా ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నారా? ఆశా వర్కర్లు మీతో క్రమం తప్పకుండా మాట్లాడుతున్నారా?” అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణి మహిళకు ప్రత్యేక సూచనలు చేస్తూ,డెలివరీ కోసం తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రినే ఆశ్రయించాలి అని స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని,అక్కడే ప్రసవం చేయించుకోవడం భద్రమని తెలిపారు. అలాగే, అంగన్వాడీ సిబ్బంది అందించే సేవలు మరింత మెరుగ్గా ఉండాలని,ప్రతి ఒక్క చిన్నారి, గర్భిణి,బాలింతకు ప్రభుత్వం అందించే పోషకాహారం,వైద్య సేవలు సమయానుకూలంగా చేరేలా జాగ్రత్తలు తీసుకోవాలి అని కలెక్టర్ ఆదేశించారు.

# భారతీయ జనతా పార్టీ సేవా పక్షం-2025 కార్యశాల కార్యక్రమాల సమీక్ష సమావేశం





**- మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన-ఐలయ్య యాదవ్**

చౌటుప్పల్,సెప్టెంబర్16 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పనఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సేవా పక్షం-2025 కార్యశాల 15 రోజులు కార్యచరణను చౌటుప్పల్ మున్సిపాలిటీలో గల పి.బి గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా పక్వార్డు మున్సిపల్ కన్వీనర్ ఆలె చిరంజీవి సేవా పక్షం-2025 సంబంధించిన కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేశారు. మొదటగా భారత ప్రధానమంత్రి జన్మదినం పురస్కరించుకొని రక్తదాన శిబిరాలు,ఆత్మ నిర్భర్ భారత్,వికసిత్ భారత్ అంశాలపై అవగాహన కల్పించారు. నమో,యువ మోర్చా ఆధ్వర్యంలో 2-3 కి//మీ మారథాన్ నిర్వహించాలన్నారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు సన్మానం,వారికి ఉపకరణల పంపిణీ కార్యక్రమాలు చేయాలని తెలిపారు. అసెంబ్లీ కన్వీనర్ దూడల్ బిక్షం గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి బూత్ స్థాయిలో మొక్కలు నాటడం, సెప్టెంబర్ 25న దీన్ దయాల్ జీ జయంతి సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలో స్వచ్ఛభారత్, మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయిలో చిత్రలేఖనం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల భూపాల్ రెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు,చినుకుని మల్లేశం యాదవ్,దిండు భాస్కర్ గౌడ్,ఊడుగు వెంకటేశం గౌడ్,కాసుల వెంకటేశం గౌడ్,కడారి ఐలయ్య యాదవ్,బత్తుల జనార్ధన్ గౌడ్,చికూరి ప్రభాకర్,బుడ్డ సురేష్,తోకల సాయి,వరగంటి భాను ప్రకాష్ గౌడ్,ఎల్లంకి పాండు,రమాకాంత్, జి.వేణు,శివప్రసాద్,పల్లె వెంకట్ రెడ్డి,శేఖర్ రెడ్డి,అంజిరెడ్డి,మల్లేశం, రాజశేఖర్,రమేష్,చెన్నబోయిన శివప్రసాద్,కంచర్ల వెంకట్ రెడ్డి, అమృతం దశరథ,నేదునూరి గణేష్,జట్ట ముత్యాలు,జగన్,భూత్ అధ్యక్షులు బొల్లముని శ్రీశైలం,సిలివేరు సురేష్,కడ్తాల శ్రీనివాస్,దామోదర్ రెడ్డి,కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణను ఈసారి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు పరిశీలించనున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. మంగళవారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం ఆయన మీడియాకు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. మతమార్పిడులను అరికట్టే లక్ష్యంతో శ్రీవాణి ట్రస్టుకు వచ్చే నిధులను ఈ ఆలయాల నిర్మాణానికి వినియోగిస్తామని స్పష్టం చేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# భూ కబ్జాదారులు నుండి మా భూమిని కాపాడండి.



తొర్రూరు సెప్టెంబర్ 16(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణానికి చెందిన మానుపాటికృష్ణ సన్నాఫ్ ఎల్లయ్య కులం ఎరుకల వారిమీ మాకు కంటయపాలెం రోడ్డులో గల సర్వేనెంబర్ 251/%ూ%1 లో గల భూమి ఒక ఎకరం 30 గుంటలు అందులో నా పేరున 50 గుంటల భూమి మా తల్లి అయిన మానుపాటి యాదమ్మ 2021లో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసినారు నాలా కూడా గట్టి గత 26 సంవత్సరాల నుండి అట్టి భూమి పై మా కుటుంబ స్వాధీనంలో ఉండి ఉండెను అభూమి పై కన్నెసిన మడిపల్లి గ్రామానికి చెందిన రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి కొంతమంది తోటి తప్పుడు రిజిస్ట్రేషన్లు సృష్టించి నా భూమిని ఆక్రమించాలని చూడగా 2022లో కోర్టులో కేసు వేసినాము కోర్టులో కేసు వేసి ఉండగా ఈరోజు తన అనుచరులు మా దొరకే ఎదురు చెప్తావా రా ఎరుకలు లంజాకొడకా అంటూ సుమారు 100 మంది నాపై దాడికి యత్నించినన్ను నిర్బంధించినుంచి నా భూమిలో ఫోటోలు దిగి వెళ్ళినారు కావున ఫోర్త్ ఎస్టేట్ గా వ్యవహరిస్తున్న మీరు మీ పత్రికల్లో ఈ వార్తను ప్రచురించగలరని ,నేను పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసి ఉంటిని దొరకు భయపడి ఉంటేనే నువ్వు మనుగడ సాధిస్తావని నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

# ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నర్ల గోపినాధ్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (పెదపూడి)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 16..నిజం చెపుతాం న్యూస్...కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ ఆత్మ కమిటీ డైరెక్టర్ గా వేంద్ర టీడీపీ నాయకుడు నర్ల గోపినాధ్ నియమితులయ్యారు. చైర్మన్ గా జనసేన నేత రావాడ నాగేశ్వరరావు (నాగు )తో పాటు పెదపూడి మండలం నుండి ఏడుగురు డైరెక్టర్లు గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గోపినాథ్ కి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గటీడీపీ ఇంచార్జ్ మనోజ్ రెడ్డి, గ్రామ కూటమి నాయకులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# మరణానంతరం నేత్రాలు దానం చేసి ఆదర్శంగా నిలిచిన మహిళ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 16..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మండలం తాడిపల్లికి చెందిన మాధవరపు మంగయ్యమ్మ(65) సోమవారం రాత్రి 12 గంటలకు హఠాన్మరణం చెందారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు మాధవరపు ఆదినారాయణ భార్య మంగయ్యమ్మ మరణంతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబం తీసుకున్న ఆదర్శనీయమైన నిర్ణయం ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగులు నింపింది. మరణించిన మంగయ్యమ్మ నేత్రాలను మంగళవారం బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ కు దానం చేయడానికి ఆమె కుమారుడు మాధవరపు శ్రీరామమూర్తి, కుమార్తె కొర్ల శేషారత్నం ముందుకు వచ్చారు. కుటుంబ సభ్యురాలిని కోల్పోయిన దుఃఖంలో కూడా నేత్రదానం చేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ నిర్ణయంతో పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆ కుటుంబాన్ని గ్రామస్తులు అభినందించారు.

# ధాన్య సేకరణ ప్రక్రియ భాగంగా జిల్లాలో ఈ- క్రాప్ నమోదు ప్రక్రియ వేగవంతం చెయ్యాలి



కాకినాడ, సెప్టెంబర్ 16 (నిజం ప్రతినిధి): ధాన్యం సేకరణ ప్రక్రియలో కీలక పాత్ర పోషించే ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ 2025-26 లో ధాన్యం సేకరణ సన్నద్ధతలో భాగంగా చేపట్టాల్సిన చర్యలపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జేసీ రాహుల్ మీనా.. వ్యవసాయం, పౌరసరఫరాలు, సహకార, ఏపీఈపీడీసీఎల్, లీగల్ మెట్రాలజీ, ట్రాన్స్పోర్ట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ- క్రాప్ నమోదు, సిబ్బంది నియామకం, శిక్షణా కార్యక్రమాలు, రైతులకు అవగాహన కార్యక్రమాలు, రైతు సేవ కేంద్రం వారిగా గోనెసంచుల నిల్వలు, హమాలీలు, రైస్ మిల్లులు తనిఖీలు వంటి అంశాలపై ఈ సందర్భంగా జేసీ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో ధాన్యం సేకరణ ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అధికారులు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఈ-క్రాప్ వివరాలు అత్యంత కీలకమైన నేపథ్యంలో జిల్లాలో ఈ- క్రాప్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులు పండించిన పంట రకం, సాగు విస్తీర్ణం వివరాలను క్షేత్రస్థాయి సిబ్బంది సక్రమంగా నమోదు చేసేలా చూడాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 60 శాతం ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని, మిగిలిన రైతుల వివరాలను కూడా ఈ- క్రాప్ లో నమోదు చేయాలని జేసీ అధికారులకు స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ కేంద్రంలో పనిచేసే సిబ్బంది నియమకం, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణకు అనుగుణంగా అవసరమైన గోనె సంచులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు రైస్ మిల్లులను అనుసంధానం చేసే ప్రక్రియ చేపట్టి తనిఖీలు నిర్వహించాలని జేసీ రాహుల్ మీనా అధికారులకు సూచించారు. వీసీ లో వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్, డీఎస్ఓ సత్యనారాయణ రాజు, డీసీవో బి.శ్రీనివాస రెడ్డి, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

# శనగ రైతులకు జన సంరక్షణ సొసైటీ టోకరా



నేరడిగొండ సెప్టెంబర్ 16(నిజం చెపుతాం) శనగ పంట పండించిన రైతులకు అధిక ధర చెల్లిస్తామని మోసం చేసిన సొసైటీ నిర్వాహకం నేరడిగొండ మండలంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే కుమారి గ్రామ రైతుల వద్ద శనగలు కొనుగోలు చేస్తామని బోథ్ మండలం దన్నూర్ గ్రామానికి చెందిన సంగెపు బోర్రన్న అనే వ్యక్తి ఆధ్వర్యంలో ఆదివాసి జన సంరక్షణ వెల్ఫేర్ సొసైటీకి చెందిన సోయం రవీందర్ శనగలు కొనుగోలు చేస్తాడని గ్రామానికి తీసుకువచ్చి మధ్యవర్తిగా సంగెపు బోర్రన్న వ్యవరించి శనగలు కొనుగోలు చేస్తాడని గ్రామానికి తీసుకువచ్చి సంగెపు బోర్రన్న రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ అధ్యక్షుడు కాబట్టి వీరిని నమ్మి రైతులు సొసైటీకి 9300 క్వింటాళ్లను ఒక క్వింటాలుకు 5150 రూపాయల ధరతో కొనుగోలు చేశారు మొత్తం రూపాయలు 47.895.000 లక్షలు విలువైన శనగలను రైతుల దగ్గర కొనుగోలు చేసి తీసుకెళ్లాడు కొనుగోలు చేసిన శనగ పంటకు డబ్బులు చెల్లించకుండా చెక్కులు ఇప్పించారు బ్యాంకుకి వెళ్లిచూడాగా అందులో డబ్బులు లేకపోగా బొర్రన్నను అడగగా రైతులను బెదిరించారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మధ్యవర్తి అయినా సంగెపు బోర్రన్న దగ్గరికి వెళ్లి డబ్బులు చెల్లించమని ప్రదేయపడిన ఫలితం లేకపోగా మీరే ఇచ్చారు మీరే చూసుకోండి అంటూ దబాయిస్తున్నాడని వాపోయారు ఈ సంఘటనపై గ్రామ రైతులు నేరడిగొండ పోలీసులను ఆశ్రయించారు రైతు ఆత్మహత్యల అధ్యక్షుడిగా ఉండి రైతులను ఆత్మహత్యలు చేసుకునేలా వ్యవరిస్తున్న బోర్రన్నను మరియు సోయం రవీందర్ ల పై తగు చర్య తీసుకొని తమకు డబ్బులు ఇప్పించాలని నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ కి ఫిర్యాదు చేశారు

# జోనల్ సాయి క్రీడాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే



భద్రాచలం సెప్టెంబర్ 16(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జోనల్ స్థాయి క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తితో ఉండాలని అన్నారు. విద్యార్థి దశలోనే క్రీడలు కూడా చాలా అవసరమని తెలిపారు అనంతరం పిల్లలతో పాటు రిబ్బన్ కట్ చేసి క్రీడలను ఆడి ప్రారంభించారు. రాబోవు రోజుల్లో విద్య మరియు క్రీడలలో పథకాలు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సేవ రత్న అవార్డ్స్ అందుకున్న చిన్న ఏసు..

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేళ్లూరి చిన్న ఏసు....



తల్లాడ సెప్టెంబర్ 15 (నిజం చెప్తాను) ఈరోజు గత నాలుగు సంవత్సరాల నుండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ లో చట్టాలపై హక్కులపై మరియు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న క్రమంలో మదర్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ డాక్టర్ మల్లాది ప్రసాద్ ఎవరైతే ప్రజల పట్ల స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నారు వారిని గుర్తించి ఈరోజు నన్ను సినీ యాక్టర్స్ పృధ్వీరాజ్ రజిత సిమ్ దే మరియు సినీ యాక్టర్లు చేతుల మీదగా ఈరోజు నాకు విజయవాడ హనుమంతరావు గ్రంథాలయం నందు అంతర్జాతీయ సేవా పురస్కార అవార్డ్స్ అందజేసినందుకు ప్రసాద్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు మరియు సినీ యాక్టర్స్ కి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ దాస్ సార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు మరియు ముందుకు నడిచే విధంగా పనిచేస్తానని తెలియజేస్తున్నాను అలాగే వృద్ధులు పట్ల గత కొంత కాలం నుండి దుప్పట్ల పంపిణీ చేస్తున్నాను ఇక నుండి అన్నదాన కార్యక్రమాలు కూడా చేస్తూ చట్టాలపై ప్రజలకుతెలిసే విధంగా పనిచేస్తాను

# భద్రాద్రి మార్బుల్స్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్ష కార్యదర్శులుగా సురేష్ ,ప్రసాద్



భద్రాచలం సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సిఐటియు అనుబంధ భద్రాద్రి మార్బుల్ వర్కర్స్ యూనియన్ స్థానిక చంద్రావు భవనంలో జరిగిన ఆరవ మహాసభలో నూతన కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నికయింది. కమిటీ నూతన అధ్యక్షులుగా ఎల్ సురేష్ కార్యదర్శిగా పి ప్రసాద్ కోశాధికారిగా చంటి ఎన్నిక కాగా మార్బుల్ వర్కర్స్ యూనియన్ గౌర అధ్యక్షులుగా పాల్వాయి మధు గౌరవ సలహాదారుడుగా ఎస్డి భాష లంక శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సహాయ కార్యదర్శులుగా సిహెచ్ చిన్న రాజు ఉపాధ్యక్షులుగా షేక్ ఖాజా పి వెంకటేష్ లతోపాటు కమిటీ సభ్యులుగా ఎస్కే హుస్సేన్ రాజేష్ రాముడు చిన్న హుస్సేన్ తోపాటు 15 మందిని నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు సురేష్ ప్రసాద్ లు మాట్లాడుతూ మార్బుల్ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభ పలు తీర్మానాలను చేసిందని అన్నారు. మహాసభ సందర్భంగా వచ్చిన సమస్యలపై ఈనెల 23 24 తేదీల్లో జరగనున్న భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర మహాసభలో చర్చించి కార్యక్రమాలను రూపొందిస్తామని అన్నారు. మార్బుల్ కార్మికులకు రావాల్సిన అన్ని రకాల సౌకర్యాలపై యూనియన్ ఆధ్వర్యంలో రానున్న కాలంలో పోరాటాలు రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఈ మహాసభలో మార్బుల్ కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనగా సిఐటియు నాయకులు ఎంపీ నర్సారెడ్డి ఎర్రంశెట్టి వెంకట రామారావు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యూ జిల్లా3వ మహాసభ సందర్భంగా పట్టణంలో విద్యార్థి భారీ ప్రదర్శన బహిరంగ సభ



భద్రాచలం సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యాని నీరుకారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. అందరికీ విద్య కొరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలి. బహిరంగ సభలో వక్త నున్న అప్పారావు పి.డి.ఎస్.యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. రేపు కొత్తగూడెం పట్టణంలో నిర్వహిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) జిల్లా 3వ మహాసభ సందర్భంగా మంగళవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి ఉర్ధూఘర్ ఫంక్షన్ హాల్ వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించి హాల్ నందు బహిరంగ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు పాల్గొని మాట్లాడుతూఐదు దశాబ్దాలను పూర్తి చేసుకున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఉమ్మడి తెలుగు నేలపై చరిత్రలో నిలిచిపోయే విధంగా విద్యార్థుల పక్షాన నిలుస్తూ అసామాన్య త్యాగాలతో రాజీలేని పోరాటాలను నిర్వహించిందని, కా.జార్జిరెడ్డి మొదలు ఎందరో విద్యార్థులు తమ నిండు ప్రాణాలు తృణప్రాయం అర్పించి విద్యార్థి ఉద్యమానికి ఎంతో ఊతమిచ్చారని విద్యార్థి అమరవీరుల ఆశయ సాధనకై విద్యార్థులు మరింత ఉధృతమైన ఉద్యమాలను నిర్వహించాలని,

అందరికీ ఉచితంగా, సమాన విద్యను అందించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపార సరుకుగా మార్చిన కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తున్నాయి. ఉన్నాయి పేద విద్యార్థికి విద్య అందని ద్రాక్షగా మారింది. విద్యారంగాన్ని తమకు అనుగుణంగా మలుచుకుంటూ బూర్జువా పాలకవర్గాలు సమాజంలో విద్య యొక్క అసలు లక్ష్యాన్ని నుండి తప్పిస్తున్నారు. దేశ అభివృద్ధి పట్ల, ప్రజల పరిస్థితుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేని పాలకులు సామ్రాజ్యవాద విష సంస్కృతిని పెంచి పోషిస్తూ విద్యార్థులను, యువతను పెడదోరనలు పట్టేలా చేస్తున్నారు. విద్యార్థులను ప్రశ్నించే తత్వం నుండి తప్పిస్తూ నేటి విద్యార్థి శక్తిని నిర్వీర్యం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలు మరింత ముందుకు రావాలని నూతన ప్రజాస్వామిక విలువల కోసం, శాస్త్రీయ విద్యా సాధనకై, విద్యార్థి అమరవీరుల ఆశయ సాధనకై విద్యార్థి లోకం మరింత ఉధృతంగా ఉద్యమాలను నిర్వహించాలని వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ సభలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొమరం

సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్, ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షుడు ఉప్పరబోయిన రామ్మూర్తి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు వీరమల్ల ఉమ, మల్లూరి సుగుణ, పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్ లు ప్రసంగించారు. పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు డి అరుణ్, పల్లవి, సందీప్, సంతోష్, రాజేష్, జీవన్, మౌనిక, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం.



పాలేరు, సెప్టెంబర్ 16 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో నెలకొండపల్లి ప్రజలు, ప్రజా ప్రతినిధుల అభ్యర్ధన మేరకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం నేలకొండపల్లిలో సెంట్రల్ లైటింగ్ పనులు ఆగమేఘాలుగా పూర్తి అయినవి. ది. 17-09-3025 న బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సెంట్రల్ లైటింగ్ ప్రారంభించునున్నారు. సెంట్రల్ లైటింగ్ ప్రారంభం అవుతుందని నేలకొండపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎన్నో సంవత్సరాల సెంట్రల్ లైటింగ్ కోసం ఎదురుచూస్తున్న తమ కోరిక తీరిందని, పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తపరిచారు. ఈ సెంటర్ లైటింగ్ చెరువు మాదారం క్రాస్ రోడ్డు నుండి నేలకొండపల్లి వరకు వెలుగులు విరజిమ్మనున్నాయి. ఈ సందర్భంలో ప్రజలు ముందే దసరా పండగ వచ్చిందని ఆనంద పడుతున్నారు. ఈ సెంటర్ లైటింగ్ ఒక్కటే కాదు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పరంగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడమే కాక మరోవైపు తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# దేవాలయ నిధులతో కల్యాణ మండపాల నిర్మాణంపై వివాదం

దేవాలయాలకు భక్తులు సమర్పించే కానుకలు, నిధులు కల్యాణ మండపాలు నిర్మించడానికి కాదని సుప్రీంకోర్టు మంగళవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆలయ నిధులను ప్రభుత్వ నిధులుగా పరిగణించరాదని స్పష్టం చేస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించడానికి సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. తమిళనాడులోని ఐదు ప్రముఖ దేవాలయాల నిధులను ఉపయోగించి, వివిధ ప్రాంతాల్లో కల్యాణ మండపాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టులోని మదురై ధర్మాసనం, ఆ ఉత్తర్వులను ఆగస్టు 19న రద్దు చేసింది.

# పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు షూ పంపిణీ

పాలేరు, సెప్టెంబర్ 16 ( నిజం చెపుతాం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా కోనాయిగూడెం గ్రామంలో ప్రభుత్వ విద్యార్థులకు మంగళవారం షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొచ్చర్ల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ బడుగు బలహీన వర్గాలకు ఆశ జ్యోతిగా నిలుస్తున్నారని తెలిపారు. పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని గత ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తూ పేద ప్రజలకు సంక్షేమం కోసం పని చేస్తున్నారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కుమ్మరి నాగమణి, మాజీ సర్పంచ్ తురక పాపయ్య, మాజీ ఎంపీటీసీ



కొమ్మినేని పుష్పవతి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లేడు లో రక్తదాన శిబిరం విజయవంతం చేయండి

**- భారతీయ జనతా మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్**

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 16 నిజం చెబుతాం న్యూస్,,తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17 వ తారీకు నుండి అక్టోబర్ 2 తారీకు వరకు జరిగే సేవా పక్షం కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 17న తారీకు ఉదయం 8:00 గంటలకు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయ పాలెం మండలం సుబ్లేడు గ్రామం లో తెలంగాణా సాయుధ పోరాట యోధుడు. త్యాగధనుడు, నిర్భయ జర్నలిస్ట్, మత దురహంకారానికి వ్యతిరేకి షోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు భూపాలపల్లి జిల్లా ఇంచార్జి గల్లా సత్యనారాయణ పాల్గొంటారు.అనంతరం గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లక్ష్యంగా జరుగుతున్న మెగా రక్తదాన కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా తిరుమలాయ పాలెం మండల శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కావున మనందరం స్వచ్ఛందంగా రక్తదానం చేద్దాం నిరుపేద రోగులకు అండగా నిలుద్దామని అన్నారు ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ నరేందర్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి బిజెపి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి ప్రసాద్ నల్లగట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొంటారని తెలిపారు

# ఆపదలో అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్

పాలేరు, సెప్టెంబర్ 16 ( నిజం చెపుతాం న్యూస్ )ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సేవా కార్యక్రమం చేపట్టింది.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మరణించిన 13 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు దుఃఖంలో మునిగిన కుటుంబాలను పరామర్శిస్తూ వారికి అండగా నిలిచారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన ఈ సహాయం పట్ల బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నాయుడుపేట, టీచర్స్ కాలనీ, పెద్దతండా కాలనీ,



గుర్రాలపాడు, కోట నారాయణపురం, వెంకటగిరి, గుదిమళ్ల, తెల్దారుపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి, చిన్నతండా తదితర గ్రామాలకు ఈ సాయం అందింది.పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో చేపడుతున్న ఈ సహాయక కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# లాభాల్లో 5 శాతాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తోంనామ్..

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మలబార్ గ్రూపు సి.ఎస్.ఆర్ ప్రాజెక్ట్ లో భాగంగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో,నర్చరింగ్ బిగినింగ్స్' అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన మలబార్ గ్రూప్ చైర్మన్హూఎం.పి. అహ్మద్, మరియు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్ ఆఫ్రిన్, కోయికోడ్ లోని మలబార్ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. మలబార్ గ్రూప్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్హూఆషర్ ఓ, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్నేషనల్ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ బి. ముహమ్మద్ ఆషిల్, మలబార్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్హూ నిషాద్ ఎ.కె. హాజరయ్యారు. నర్చరింగ్ బిగినింగ్స్' ప్రాజెక్టును అమలు చేయడానికి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన మలబార్ గ్రూప్.సామాజిక బాధ్యత పట్ల తన నిరంతర నిబద్ధతలో భాగంగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా సహకారంతో, నర్చరింగ్ బిగినింగ్స్,అనే కొత్త సి.ఎస్.ఆర్ చొరవను ప్రారంభించినట్లు మలబార్ గ్రూపు ప్రకటించింది. పట్టణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాల తల్లులు మరియు పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు, వారి శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి, పిల్లల మానసిక మరియు మేధో వికాసానికి మద్దతు ఇవ్వడానికి ఈ ప్రాజెక్ట్ రూపొందించబడింది.భారతదేశంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్. ఆఫ్రిన్: జాతీయ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ బి.ముహమ్మద్ అషీల్: మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్: మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్హూఆషర్.ఓ, సామాజిక సేవ సంస్థ 'ధనల్' చైర్మన్ డాక్టర్ వి. ఇద్రీస్, మలబార్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషాద్ ఎ.కె, సీనియర్ డైరెక్టర్లు, మేనేజ్ మెంట్ టీమ్ సభ్యులు మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో, కోయికోడ్, కుట్టిక్కటూర్ లోని మలబార్ గ్రూప్ ప్రధాన కార్యాలయంలో ఒక అవగాహన ఒప్పందం పత్రం పై సంతకం చేశారు, ఈ చొరవ మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమలు చేయబడుతుంది.వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ పి. ముహమ్మద్ అషీల్ మాట్లాడుతూ, నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లల




అభివృద్ధిని గణనీయంగా మెరుగుపరిచే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ చొరవ విజయవంతంగా అమలు అయ్యేలా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మలబార్ గ్రూప్కు అన్ని విధాలుగా సహకారం మరియు మద్దతును అందిస్తుంది, అని అన్నారు. 1993లో మలబార్ గ్రూప్ స్థాపించబడినప్పటి నుండి, తమ లాభాల్లో 5 శాతాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తోంది. హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రాజెక్టు ద్వారా, ప్రస్తుతం భారతదేశంలో ప్రతి రోజూ 60,000 మందికి మరియు జాంబియాలోని మూడు పాఠశాలల్లో 10,000 మంది విద్యార్థులకు ఉచిత పోషకాహార భోజనాన్ని అందిస్తోంది. అదనంగా, వీధి పిల్లలు మరియు పాఠశాల మానేసిన వారికి ఆహారం మరియు విద్యను అందించడానికి, వారు పాఠశాల విద్యకు తిరిగి. వచ్చేలా సహాయపడటానికి భారతదేశం అంతటా 700 కంటే ఎక్కువ మైక్రో-లెర్నింగ్ సెంటర్లు స్థాపించబడ్డాయి. అదనంగా, దాదాపు 30,000 మంది పిల్లలను తిరిగి పాఠశాలకు తీసుకువచ్చారు. నిరాశ్రయులైన తల్లులకు మద్దతు ఇవ్వడానికి 'గ్రాండ్ మా హోమ్'ను కూడా నిర్వహిస్తోంది మలబార్ గ్రూప్. 2007లో స్కాలర్షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుండి, ఇప్పటి వరకు మలబార్ గ్రూప్ 1,15,000 కంటే ఎక్కువ మంది బాలికలకు స్కాలర్షిప్స్ అందించింది. అంతేకాకుండా, ఈ ఒక్క సంవత్సరంలోనే నిరుపేద బాలికల విద్యను ప్రోత్సహించడానికి 33,000 స్కాలర్షిప్స్ మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ పంపిణీ చేయబోతుంది. మలబార్ గ్రూప్ యొక్క సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆరోగ్యం, గృహనిర్మాణం, విద్య, మహిళా సాధికారత మరియు పర్యావరణ పరిరక్షణ భాగంగా ఉన్నాయి..

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – పాపిరెడ్డి నగర్ లో వివిధ సమస్యలపై పర్యటించి పరిశీలించిన కార్పొరేటర్ శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానికవాసులతో కలిసి పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డుగా ఉన్న అరువులను, ర్యాంపులను తొలగించి రోడ్డు వెడల్పు కోసం స్థానికవాసులు అధికారులకు, కాంట్రాక్టర్లకు సహకరించాలని సూచించారు.



# గొర్రెలు, మేకల దొంగల ముఠా అరెస్ట్

**- రూ.2.62 లక్షల నగదు, నాలుగు వాహనాలు, 7 మొబైల్ లు, 4 కార్లు స్వాధీనం..**

షాద్ నగర్ సెప్టెంబర్ 16( నిజం చెపుతాం )బీకార్లు వేసుకొని సాయంత్రం వేళ సరదాగా బయటికి వెళ్లాలి.. మేకలు, గొర్రెల గుంపులు ఎక్కడెక్కడ ఉన్నాయో వెతకాలి.. అర్ధరాత్రి అటాచ్ చేసి సైలెంట్ గా దోచేయాలి.. జియాగూడ మార్కెట్ కు తీసుకువెళ్లి అమ్మేయాలి.. చిల్లర దొంగతనాలకు అలవాటు పడ్డ యువత ఒక ముఠాగా మారి చేస్తున్న ఈ ఆగడాలకు షాద్ నగర్ పోలీసులు తెరదించారు. రెండు జిల్లాలలో వివిధ చోట్ల దొంగతనాలకు పాల్పడ్డ ఈ ముఠా కు సంబంధించిన వివరాలను ఏసీపీ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయ్ కుమార్ మీడియా సమావేశంలో తెలియజేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం తో పాటు, కర్ణాటక , హైదరాబాదులోని పహాడీ షరీఫ్ ప్రాంతానిలకు చెందిన మహమ్మద్ ఫిరోజ్ (24), అబ్దుల్ కలీం (25), మొహమ్మద్ సోహెల్ (24), షేక్ రవూఫ్ (23), మహమ్మద్ జమీర్ (26), మహమ్మద్ ఆరిఫ్ (25), షేక్ హసీనుద్దీన్ (22), కోయల్ కార్ సాయికిరణ్ (30)లు ఈ దోపిడీ ముఠాలోని సభ్యులు. చిన్నతనం నుంచి చెడు స్నేహాలకు అలవాటు పడి మత్తుపదార్థాలకు బానిసలైన ఈ యువకులు డబ్బు కోసం ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. ఇందుకోసం నాలుగు వాహనాలను తమకు అందుబాటులో పెట్టుకున్నారు. ఆయా వాహనాలలో రోజు తిరిగి మేకలు ఎక్కడెక్కడ ఉన్నాయో వెతికి రాత్రి కాగానే ఒక డీసీఎం తీసుకుని వెళ్లి మేకలను అందులో ఎక్కించి జియాగూడ మార్కెట్లో అమ్మి వేయడం వీళ్లు దినచర్యగా పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే షాద్ నగర్ పరిధిలో చించోడులో



28, వెలిజర్లలో 8, చౌదరిగుడాలో 8, ఎల్కిచర్లలో 23, కొందుర్గు మండలం తంగెడపల్లిలో 8, వెంకిర్యాలలో 9, పరిగి మండలంలో కోటివాడలో 12, సుల్తాన్ పూర్ లో 30, దోమ మండలం వుదంతారావు పల్లి లో 15, జధిరసం పల్లిలో ఆరు మేకలు, గొర్రెలను దొంగిలించారు. ఇదే రీతిన ఈనెల 14వ తేదీన పురపాలక పరిధిలోని సోలిపూర్ వద్ద దొంగతనానికి పాల్పడుతుండగా షాద్ నగర్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. శంషాబాద్ డిసిపి రాజేష్ పర్యవేక్షణలో సాగిన ఈ విచారణ సిపిఎస్ డిసిపి ముత్యంరెడ్డి, అడిషనల్ డీసీపీ పూర్ణచంద్రరావు, శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, శ్రీలక్ష్మి ల నేతృత్వంలో విచారణ కొనసాగింది. షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయ్ కుమార్,డిటెక్టివ్ సిఐ వెంకటేశ్వర్లు లో ఆధ్వర్యంలో ఎస్సై లు పవన్ కుమార్, అవినాష్ బాబు, శ్రీనివాస్, భూపాల్, శివారెడ్డి, సిబ్బంది కుమార్, మహేందర్, జాకీర్, నవీన్, రమేష్, రవి, భీమయ్య, రవీందర్, కరుణాకర్, మోహన్ లాల్, జాకీర్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు..

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 వాహనాల పట్టివేత.

**- కేసు నమోదు... సీఐ వేణుగోపాల్...**

మాడ్గుల సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం):నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారంహొతెల్లవారుజాము ఆర్కపల్లి కాల్వ సమీపంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు లారీలు టీఎస్ 30 టిఏ 3249, టీఎస్ 07 యూకే 6839 ఒక టిప్పర్ టీఎస్ 05 యుడి 2222 వీటితోపాటు జెసిబి టీఎస్ 31 ఎఫ్6688 వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ వేణుగోపాల్ రావు తెలిపారు.అక్రమ ఇసుక రవాణాకు బాధ్యులైన 8 మంది వ్యక్తులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వేణుగోపాల్ రావు తెలిపారు.



# మా పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

**- గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు**

సోమాజిగూడ, సెప్టెంబర్ 16(నిజం చెప్తాం): మా పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్-1 క్వాలిఫైడ్ అభ్యర్థుల తల్లిదండ్రులు కోరారు. రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో అభ్యర్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని. కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలాంటు వ్యాఖ్యానించారు. అప్పులు చేసి, ఓ పూట తిని, ఓ పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా మా పిల్లలను మేము ఎన్నో కష్టాలు పడి, త్యాగాలు చేసి చదివిస్తే, రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు. మాకు అంత స్థోమత లేదు. మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దు. పోస్టులు కొన్నామన్న ప్రచారంతో మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. పోస్టులు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా మేం సిద్ధం. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియపరచాలి. మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్-1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. ఈనెల 9న గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ,



ఫలితాలలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కొందరు, రద్దు చేయ్యదంటూ మరికొందరు దాఖలు చేసిన పిటిషన్లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా ముందుకు వచ్చి వారి ఆవేదన వ్యక్తపరిచారు. ఎంతో కృషి పట్టుదలతో ర్యాంక్ సాధిస్తే.. కొంతమంది స్వార్థపరులు దానిని రాజకీయం చేస్తున్నారు. ఎంతో ఓపిక, సహనంతో ఉన్నాం.. ఇప్పుడు చాలా బాధగా ఉంది. రూ.3కోట్లు కాదు.. రూ.30లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ కూడా చూడలేదు. రాత్రీపగలు తేడా లేకుండా కష్టపడి కూలి పనులు చేసుకుంటూ చదివించాం. ఆధారాలతో ఆరోపణలు చేయండి. కొందరు రాజకీయ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దని అభ్యర్థుల తల్లితండ్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి, లలిత, ఆనంద్ కుమార్, సీతా, పావని, సోనియా తదితరులు పాల్గొన్నారు.

# సీబీఐటీ ఎన్ఎస్ఎస్ క్లబ్ ఆధ్వర్యంలో యాంటీ-నార్కోటిక్స్ పైన అవగాహన కార్యక్రమం...

గండిపేట్, సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం): సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు మార్గదర్శకత్వంలో, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ బి. శ్రీధర్ ఎన్ఎస్ఎస్ బృందం సహకారంతో యాంటీ- నార్కోటిక్స్ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంలో ఎస్పీ సీతా రామ్, ఇంపాక్ట్ గ్రూప్ నుండి సతీష్, డి.ఎస్.పి సైదులు, కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, యాంటీ డ్రగ్ కమిటీ కోఆర్డినేటర్ రామ్చందర్ విశిష్ట అతిథులు హాజరై, తమ అనుభవాలను పంచుకొని విద్యార్థులను మత్తు వ్యసనాల పట్ల అప్రమత్తంగా ఉండి, ఐక్యంగా ఎదుర్కోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోని ప్రత్యేక ఆకర్షణ "స్టికీ నోట్స్ క్యాంపెయిన్." విద్యార్థులు మత్తు వ్యతిరేక నినాదాలు, ప్రతిజ్ఞలు, స్ఫూర్తిదాయకమైన సందేశాలను రంగురంగుల స్టికీ నోట్స్పై రాసి, అవన్నీ కలిపి "వాల్ ఆఫ్ అవేర్నెస్" రూపంలో ప్రదర్శించారు. విద్యార్థుల ఆలోచనలకు, చర్చలకు కేంద్రంగా మారి, చిన్నచిన్న సహకారాలు కలసి పెద్ద సందేశాన్ని ఎలా సృష్టిస్తాయో చూపించింది.ఈ సందర్భంగా ఈగిల్ టీమ్ ఆలోచన రేకెత్తించే వీడియో ప్రదర్శనలు చేసి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. 0అనంతరం చర్చలు, ప్రశ్నోత్తరాలు, అవగాహన ప్రసంగాలు



నిర్వహించబడ్డాయి. చివరగా విద్యార్థులు, అధ్యాపకులు, అతిథులు కలసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సీబీఐటీ విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యత కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో కూడా కీలకపాత్ర పోషిస్తుందని మరొకసారి రుజువు చేసింది. సరైన అవగాహన, ప్రేరణ లభిస్తే యువత మత్తు వ్యసనాల వ్యతిరేకంగా శక్తివంతమైన శక్తిగా మారగలదని స్ఫూర్తినిచ్చింది.

# తెలంగాణ సాంస్కృతిక శాఖ లో కుల వివక్ష

**- చిందు యక్షగాన, గుస్సాడీ, డప్పు కళాకారులు అంటే చిన్న చూపు ప్రస్తుత డైరెక్టర్ ని మార్చి ఐఏఎస్ అధికారిని నియమించాలి**



సోమాజిగూడ, సెప్టెంబర్ 16(నిజం చెప్తాం):రాష్ట్రంలోని చిందు యక్షగాన, గుస్సాడీ, డప్పు కళాకారులు జాతీయస్థాయిలో గుర్తింపు పొందినా తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిశాఖ శాఖ కులవివక్షతో వారిని చిన్నచూపు చూస్తున్నదని తెలంగాణ జానపద కళాకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మహాంకాళి శ్రవణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం హిమగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనక సుదర్శన్ తెలిపారు. తెలంగాణ లో 66 కళారూపాలు ఉన్నా భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ వ్యవహారంతో కాన్ని కళారూపాలు అంతరించిపోయేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్లు ప్లాట్ల బడిగినందుకే గుస్సాడీ నృత్య కళాకారుడు పద్మశ్రీ గ్రహీత కనకరాజును డైరెక్టర్ అవమానించారని తెలిపారు. అంతేగాక, కళాకారుల బడ్జెట్ను సినిమారంగం వాళ్లకు కేటాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడారు. నిజమైన కళాకారులకు అవకాశం ఇవ్వకుండా ప్రవృత్తి కళాకారుల ప్రదర్శనలకు డైరెక్టర్ అనుమతిస్తున్నారని, పంజాబి కళారూపాన్ని తీసుకొచ్చి తెలంగాణ కళాకారులను అవమానించారని పేర్కొన్నారు. ఎన్నో కళారూపాలున్నా అంతర్జాతీయ వేదికలలో 12 ఏళ్లుగా ఒగ్గు రవి, పేరిణి రాజ్ కుమార్ కు మాత్రమే అవకాశం ఇవ్వడం వెనుక అనుమానాలకు తావిస్తున్నదన్నారు. రాష్ట్రంలోని జానపద కళాకారులకు ప్రదర్శన ఇచ్చిన 15రోజుల్లోపే రూ. 5వేల పారితోషికం వెంటనే చెల్లించాలని, చనిపోయిన ప్రతి కళాకారుడి కుటుంబానికి రూ. 5లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్ని కళారూపాలకు, కళాకారులకు సమన్యాయం దక్కాలంటే వెంటనే డైరెక్టర్ హరికృష్ణను బదిలీ చేసి, ఐఎఎస్ అధికారిని నియమించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ఐక్యవేదిక ఉపాద్యక్షులు బండి రమేశ్ కార్యవర్గ సభ్యులు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కాలనీ లో విస్తృతం గా పర్యటించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**- అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. మంగళవారం ఉప్పల్ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు కాలనీలోఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం పనులు రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు అతిత్వరలో వెంకటేశ్వర కాలనీలో మిగిలిన సీసీ రోడ్లు నిర్మాణం పనులను పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.%ఎ%ఈ కార్యక్రమం లో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారి సత్యనారాయణ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు ఏసోజు నరసింహ చారి బాకారం లక్ష్మణ్ సల్ల ప్రభాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి చంద్రశేఖర్, మరియు అన్నపురెడ్డి అపూర్ణ సోమయ్య, పేరయ్య రవీందర్ శ్రీనివాసరావు, బాబీ,ముకుంద, కే వెంకటేష్ గౌడ్, స్వామి,వెంకటేష్ యాదవ్, వెంకటరమణ రెడ్డి ఆర్ సురేష్, పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్ వచ్చినా సందర్భంగా కాప్రా మండలానికి చెందిన 13 మందిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భగా వారికి అభినందనలు తెలిపారు.విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని ఇలాంటి అవార్డ్ లు మరెన్నో అందుకోవాలి అని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓనర్సింహా స్కూల్ హెడ్ మాస్టర్ అరుణ కుమారి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి: బద్దం మహిపాల్ రెడ్డి...

**- నేడు పరేడ్ గ్రౌండ్ లో హాజరుకానున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్...**



గండిపేట్, సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం): నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల అరాచకాలకు అడ్డుకట్ట వేసి తెలంగాణ ప్రజలను విముక్తి చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ దేనని బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినంగా ప్రకటించడంతో అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై మంగళవారం గుడిమల్కాపూర్ లోని బిజెపి కార్యాలయంలో కార్వాన్ ఇన్చార్జి అమర్ సింగ్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బద్దం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుహనా లౌకికవాదంతో వ్యవహరిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహిస్తామన్నారు. రాబోయే కాలంలో గోల్కొండ కోటపై బీజేపీ జెండా ఎగరవేయడంతో పాటు తెలంగాణ విమోచన దినోత్సవం కూడా నిర్వహిస్తామన్నారు. బుధవారం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాలలోని ప్రతి డివిజన్లో, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ట్రెజరర్ యోగిరాజ్ సింగ్, పార్టీ సీనియర్ నాయకులు పూర్ణచందర్, డివిజన్ అధ్యక్షులు రాజు, శ్రీకాంత్, రాజా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన జుక్కల్ మాజీ శాసనసభ్యులు



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 16 బిచ్కుంద మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ జుక్కల్ మాజీ శాసనసభ్యులు హనుమంత్ షిండే మంగళవారం రోజున బిచ్కుంద మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన డు మరియు డయాలసిస్ పేషెంట్ తో మాట్లాడి పలు విషయాలు అడిగి తెలుసుకున్నా రూ అన్ని విధాలుగా మీకు సేవలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు మరియు వైద్య బృందానికి పలు సూచనలు చేయడం జరిగింది మరి ఏ సమస్య ఉన్న ఆస్పత్రి విషయంలో కానివ్వండి రోగుల విషయంలో కానివ్వండి వసతుల విషయంలో కానివ్వండి వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించండి అని కోరారు ఏదైనా నివారణ కాలేదు అంటే తన దృష్టికి తీసుకురావాలని వైద్య అధికారులకు మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే సూచన చేయడం జరిగింది మాజీ ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ ఆస్పత్రిలో ఒక వైద్యుడు ఉన్నాడని వెంటనే స్పెషలిస్ట్ వైద్యులను రెగ్యులర్ వైద్యులను నియమించాలని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మాజీ ఎమ్మెల్యే తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# హబ్సిగూడ డివిజన్లో రోడ్ల అభివృద్ధి పనులు వేగవంతం

**- ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) హబ్సిగూడ డివిజన్ వాసవి నగర్, వెంకట్ రెడ్డి నగర్, కామాక్షి పురం లైన్ లో రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేసిన ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కాలనీ వాసుల ఫిర్యాదు తో రానున్న బతుకమ్మ దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని సమంధిత అధికారుల తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ చేవెళ్లి, కాలనీ వాసులు, శ్రీను,రాజేష్,రాధా, మంగళమ్మ,శివ,జెశ్వంత్,నాని, సాయి కాలనీ వాసులు పాలుగోనటం జరిగింది

# భవాని మాత మందిరంలో నవరాత్రుల దీక్షదారులు ఏర్పాటు చేసిన పూజలో పాల్గొన్న పౌరదేవి మఠం పూజశ్రీ శేఖర్ మహారాజ్

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల్ల చంద్రశేఖర్ రెడ్డి**




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 16(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం లో దెగుల్వాడి తండా గ్రామ దీక్షదరుల తండా పెద్దలు యువకుల ఆహ్వానం మేరకు భవాని మాత నవరాత్రుల దీక్ష స్వీకరించినా భక్తులు హోమం పూజలో పాల్గొనీ పౌర దేవి మఠం పూజ్యాలు శేఖర్ మహారాజ్ ఆశీస్సులు పొంది తీర్థప్రసాదలు స్వీకరించినరు. కార్యక్రమం లో పాల్గొన్న పి.చంద్రశేఖర్ రెడ్డి గారికి మహారాజ్ కమిటీ సభ్యులు శాలువా తో సన్మానం చెసి తీర్థప్రసాదలు అందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు శివాజీ. పరుశరామ్ మాజీ సర్పంచ్ లు. గణేష్ ముదిరాజ్. సంజీవ రెడ్డి .బీ రాజు. మారుతీ .లక్ష్మణ్ రాథోడ్.ధన్ సింగ్. నాందేవ్.జైపాల్. యువకులు దీక్ష దారులు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 56 లక్షల వ్యయం తో చేపడుతున్న అభివృధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సాయిరాం నగర్ కాలనీలో సీవరేజ్ పైప్ లైన్ మరియు బీరప్ప గడ్డలో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించారు అనంతరం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నామని సివరెజ్ స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ల నిర్మాణం తర్వాత సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు ఆదేవిధంగా పనులు జరిగే సమయాన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిహెచ్ఎంసి అధికారులు నిరంతరం పనులు పర్యవేక్షించాలనిఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చిలుక నగర్ డివిజన్ కి పెద్ద ఎత్తున నిధుల సేకరణలో హకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కోకొండ జగన్, బింగి శ్రీనివాస్ ,సాయి రామ్ నగర్ కాలనీ సెక్రటరీ సాబేర్ పాషా రవీంద్రరెడ్డి ,నంద గోపాల్,ప్రకాష్, బస్తీ వాసులు ఇంద్రసేనారెడ్డి, ఆనంద్, సత్యనారాయణ, మైసాలు బస్తీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజలు విమోచన దినోత్సవంలో పాల్గొనాలి ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) నిజాం నిరంకుశ పాలనకు విముక్తి కలిగించిన సెప్టెంబర్ 17 వ తేదీని అధికారికంగా విమోచన దినోత్సవం జరపాల్సిన ప్రభుత్వాలు ఒక వర్గం ప్రజల మనోభావాల పేరుతో విస్మరించడం దుర్మగమైన చర్య, తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆంధ్రా పాలకులు విస్మరించారు అని విమర్శించిన కేసీఆర్ తన పదేండ్ల పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదు, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ చర్యలకు కొనసాగింపుగా విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించకపోవడం తెలంగాణ ప్రజలను పోరాటాన్ని అవమానించడమే అవుతుంది గతంలో నిజాం రాజ్యంలో భాగంగా ఉన్న కర్ణాటక మహారాష్ట్ర ప్రభుత్వాలు ఆయా ప్రాంతాల్లో సెప్టెంబర్ 17 ను అధికారంగా నిర్వహిస్తున్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే గోల్కొండ జిల్లాపై జాతీయ జెండాను ఎగురవస్తామని పేర్కొన్న బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

# రేషన్ దుకాణంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ డీలర్ కు సూచనలు



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 16(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపాలిటీ లోని 53వ నంబర్ రేషన్ దుకాణాన్ని మంగళవారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆకస్మికంగా తనిఖీ చేశారు రేషన్ షాప్ శుభ్రంగా ఉంచుకోవాలని,లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆమె డీలర్ సంతోష రాణి కి సూచించారు ఈ తనిఖీలో సివిల్ సప్లయ్ డిప్యూటీ తశీల్దార్ మహేష్, గిర్దవర్ మాధవ రెడ్డి, గ్రామ పాలన అధికారి సుధాకర్ తదిరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

లోకేశ్వరం, సెప్టెంబర్ 16( నిజం చెపుతాం) మద్యానికి బానిసైన వ్యక్తి మద్యం సేవించడానికి డబ్బులు లేక ఆత్మహత్య చేసుకున్న ఘటన లోకేశ్వరం మండలంలోని గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం సోమవారం హద్గం గ్రామానికి చెందిన జాగ్ధాండే దీనాజీ తండ్రి పేరు భోజన్న అనే వ్యక్తి గత కొంతకాలంగా మద్యం తాగుడు బానిసై మద్యం తాగుటకు డబ్బులు లేకపోయే సరికి అతని యొక్క భార్యను డబ్బులు అడగగా ఆమె ఇవ్వకపోయేసరికి జీవితం పై విరక్తి చెంది గడ్డెన్నవాగు కాలువపై గుర్తుతెలియని పురోగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి విషయం పై అతని కొడుకు



జోగుధాండే భోజరాం యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు లోకేశ్వరం ఎస్సై అశోక్ తెలిపారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా నిర్వహించాలి.

**- సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి.**

నేరేడుచర్ల, 16/నిజం చెపుతాం న్యూస్: సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విలీన దినోత్సవం గా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల సిపిఐ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూసెప్టెంబర్ 17 అనేది ఒక తేదీ కాదని తెలంగాణకు నిజమైన స్వతంత్రం సిద్ధించిన రోజు అని నాటి నిజాము రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్, తెలంగాణ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయకుండా ఒక స్వతంత్ర దేశంగా ఉంచాలని చేసిన ప్రయత్నాలను నాటి కమ్యూనిస్టు పార్టీ యోధులు మగ్దూం మైనుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి రావి నారాయణరెడ్డి లాంటి యోధులు తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి 5000 మంది కమ్యూనిస్టు కార్యకర్తల ఆత్మ బలిదానంతో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనమైన దినోత్సవం కాబట్టి సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవం గా జరపాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు పార్లమెంటు భవనాన్ని ప్రారంభించిన సిపిఐ దిగ్గజ నేత రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని పార్లమెంటులో



ప్రతిష్ఠించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి రావుల సత్యం అధ్యక్షత వహించగా మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, రైతు సంఘం మండల కార్యదర్శి కటికోల వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, చందమాళ్ళ నవీన్ వంగాల శేఖర్ రెడ్డి సోమగాని ప్రసాద్ రావుల ఉపేందర్ బత్తిని శ్రీనివాస్ సోమగాని వెంకటేశ్వర్లు బుద్ధా సంతోష్ పాల్గొన్నారు

# స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాద బిజెపి...





**- పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపు**

నాగారం సెప్టెంబర్ 16.నిజం చెపుతాంస్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల ప్రజల మధ్యన జరిగిన మత ఘర్షణగా చిత్రీకరించడానికి మతోన్మాద బిజెపి ప్రయత్నిస్తు నాటి చరిత్రనే పూర్తిగా వక్రీకరిస్తుందని,పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు.మంగళవారం నాగారం మండల పరిధిలోని ఢీ.కొత్తపల్లి,నాగారం ఎక్స్ రోడ్,ఫనిగిరి ఎక్స్ రోడ్, ఈటూర్ గ్రామాలలో తెలంగాణ సాయుధ పోరాట యోధులైన పుచ్చలపల్లి సుందరయ్య,చాకలి ఐలమ్మ,మల్లు స్వరాజ్యం,మల్లు వెంకట నరసింహారెడ్డి,ఏషబోయిన ఎల్లప్ప,నాతి లింగయ్య,చింత రెడ్డి మధుసూదన్ రెడ్డి,దేవి పుల్లయ్య అందే వెంకులు,సంపతి శ్రీరాములు, అంబటి వీరయ్య స్థూపాల వద్ద జోహార్లు అర్పించిన అనంతరం ఈటూరు గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు గంట రాఘవ రెడ్డి దంపతులను, డి కొత్తపల్లి గ్రామంలో పోరాటయోధుడు నాతి లింగయ్య సతీమణి సోమక్కలను సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు నైజాం నవాబు కాలంలో తెలంగాణ పల్లెల్లో భూసాముల, జమీందారుల, జాగిర్దారుల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకతీతంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని తెలిపారు. సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ముందుండి ఉద్యమాన్ని నడిపి తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. గ్రామాలలో భూస్వాములు, జమీందార్లు, దేశ్ముకుల దోపిడీకి,అణిచివేతకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, భూస్వాముల దగ్గర ఉన్న భూములను పేదలకు పంచాలని, వెట్టి చాకిరి పోవాలని సబ్బండ జాతులతో పాటు వృత్తిదారులను ఐక్యం చేసి పోరాడిన చరిత్ర ఎర్ర జెండాదని అన్నారు. ఆనాడు రైతాంగాన్ని దోచుకున్న భూస్వాములు, ప్రజలు పీడించినవారు దొరలు కూడా హిందువులేనని వీరికి అండగా నిలిచినా రజాకారుల నేత ఖాసిం రజ్వీ ముస్లిం మతోన్మాదని, నిరంకుశ నిజాం రాజు కూడా ముస్లిమేనని హిందూ భూస్వాములు, ముస్లిం రాజు, రజాకార్లులు కలిసి తెలంగాణ ప్రజలను పీడించడానికి దోపిడీ చేయడానికి మతం అడ్డు రాలేదని పరస్పరం బాగా సహకరించుకున్నారని తెలిపారు. వీరి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజలు మత భేదాలు పక్కనపెట్టి ఐక్యంగా తిరగబడ్డారని ఈ చరిత్రను బిజెపి తెలుసుకోవాలని అన్నారు. నాటి పోరాటంలో బలైన మమ్మద్ బందగి, కలం యోధుడు సోయాబుల్లాఖాన్, మఖ్దూం మోహినుద్దీన్ లాంటివారు ముస్లింలేనని తెలిపారు. నాటి పోరాటంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ పాత్రలేదని ఏనాడు ఉద్యమంలో పాల్గొనలేదని చరిత్ర లేని మతోన్మాదులు చరిత్ర కలిగిన ఎర్ర జెండా పార్టీలను,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించడం చాలా దారుణమని అన్నారు. పోరాట యోధుల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజా సవటస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసుసత్యం సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి మండల కమిటీ సభ్యులు కడియం కుమార్ గుడిపూడి వెంకటేశ్వర్లు మండల నాయకులు దేవరకొండ వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మల్లెపాక సోమయ్య యాదయ్య,లక్ష్మణ్, పార్వతమ్మ, ఎస్కే ఆశ,మల్లమ్మ, రాములు,మల్లికార్జున్,మొగిళ్ల బిక్షం,పేరాల యాదగిరి,బండ్ల అంజయ్య,గంట నరసింహారెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు

# జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 16 నిజం చెపుతాం న్యూస్ రక్తదానం చేసి బీసీ మండల అధ్యక్షుడు గడ్డం అంజయ్య యాదవ్

హుజుర్నగర్ పట్టణంలో ఒక హస్పిటల్ లో ఒక చంద్రు నాయక్ అనే పేషెంట్ కి ఏబి పాజిటివ్ రక్తం తక్కువగా ఉంది అత్యవసరంగా కావాలి అని రవీందర్ నాయక్ జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు అయినా పారా.సాయి, పిల్లి.శివశంకర్ లకు సమాచారం ఇవ్వడంతోవెంటనే స్పందించిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు ఏబీ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ గడ్డం అంజయ్య యాదవ్ తో మాట్లాడి హాస్పిటల్ వద్దకు పంపించి, రక్తదానం చేపించడం జరిగిందిఈ సందర్బంగా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్ మాట్లాడుతూ.. మన దేశంలో 37 శాతం మంది మాత్రమే రక్తదానం



చేయడానికి అర్హులు, అయితే వారిలో ప్రతి సంవత్సరం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే రక్తదానం చేస్తున్నారు. రక్తం మనకు ప్రకృతి ప్రసాదించిన అత్యంత విలువైన బహుమతి. రక్తదానం చేయడం అంటే ఓ మనిషికి జీవనదానం చేయడమే, మీరు చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుంది ఈరోజు రక్తదానం చేసిన గడ్డం అంజయ్య యాదవ్ కి హృదయ పూర్వక అభినందనలు. రక్తదానానికి కులం లేదు రక్తదానానికి మతం లేదు అదేవిదంగా ప్రజలకు, యువతకు రక్తదానం చేయడం పట్ల ఇంకా అవగాహన కల్పిస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతాం అన్నారుఈ కార్యక్రమం లో జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షులు పారా సాయి, ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్ మరియు ట్రస్ట్ సభ్యులు రమేష్, జయంత్, కాశీ విశ్వనాధ్, కే సాయి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# ఐఎన్టియుసి అనుబంధం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 16 నిజం చెపుతాం న్యూస్ ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్ కార్యక్రమంలో ఎస్సైబండి మోహన్ బాబు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ అండ్ ఓనర్స్ కి హుజూర్నగర్ పట్టణ ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలియజేశారు ఇన్సూరెన్స్ బండి ఫిట్నెస్ అదేవిధంగా డ్రైవర్ల కి ఓనర్లకి ఈఎస్ఐ సౌకర్యం సదుపాయాలు కలగజేసుకోవాలని ప్రతి ఒక్క డ్రైవర్ కాకి సొక్క ధరించాలని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించాలని అలాగే డ్రగ్స్ గంజాయి అరికట్టాలని ఆటో డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు అలాగే ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ అడ్డం కలుగకుండా చూడాలని డిపార్ట్మెంట్కు సహకరించాలని ఆయన అన్నారు అదేవిధంగా ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఐఎటీయూసీఅండగా ఉంటుందని ఉన్నారు ఎల్లవేళలా కార్మికుల్ని కాపాడుకుంటూ ఉంటుందని అన్నారు ఐఎన్టీయూసీ హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్ కోసం ఎంతవరకైనా పోరాడుతామని కార్మికుల కోసం ఐఎన్టీయూసీ పోరాడుతుందని అన్నారు కార్యక్రమంలో ఐ యాం టి యు సి



హుజూర్నగర్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి ఏఐలోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ రఫీ ఉపాధ్యక్షులు పచ్చిపాల లింగరాజు సెక్రటరీ రాంబాబు సలహాదారు కొల్లూరి రాము బల్వత్ సింగ్. ఫ్రెండ్స్ లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు కరణం గోపి ఉపాధ్యక్షులు జక్కుల కృష్ణ కోశాధికారి లతీఫ్ కార్యదర్శి చెడపొంగు సాయి. ఎర్రారం అధ్యక్షులు బైరు సతీష్ శివ తారక్ తదితర కార్మికులు పాల్గొన్నారు

# విద్యార్థులు హిందీ భాష పరిజ్ఞానం బాష నైపుణ్యతను పెంచుకోవాలి

**- హిందీ భాషా ఉపాధ్యాయురాలు నాగమణి.**

నేరేడుచర్ల, 16/నిజం చెపుతాం న్యూస్:పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లనందు"హిందీ దివస్"ను పురస్కరించుకొని మంగళవారం కార్యక్రమాలు నిర్వహించారు ప్రధానోపాధ్యాయులుబట్టుమధు,హిందీభాష ఉపాధ్యాయిని ఎం నాగమణి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు భారతావనిలో అత్యధికులు మాట్లాడేభాషహిందీఅని,స్వాతంత్రోద్యమసమయంనుండి భారతసమాజాన్నిఏకంచేయడానికి హిందీఎలాదోహదపడిందనే విషయాన్ని వివరించారు.విద్యార్థులభావిపురోభివృద్ధి కి హిందీభాషాపరిజ్ఞానం,భాషానైపుణ్యాలు పెంపొందించుకోవలసినఆవశ్యకతఉందన్నారు.ఈసందర్భంగా"ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"కార్యక్రమాన్నినిర్వహించారు దేశంలోవిభిన్నభాషలు,సంస్కృతులు ప్రాంతాలమధ్య సమన్వయంకోసం, విద్యార్థుల్లో జాతీయసమైక్యత భావనలనుపెంపొందించేందుకు "ఏక్ భారత్ శ్రేష్ఠ




భారత్"తోడ్పడుతుందనీ తెలంగాణ రాష్ట్రానికి అనుసంధానించబడ్డ హర్యానా రాష్ట్ర ప్రజలభాష,వేషధారణ,ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహనకల్పించారు కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన హర్యానారాష్ట్ర ప్రజలవేషధారణ,నృత్యాలు అలరించాయి కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 16 నిజం చెపుతాం న్యూస్ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం హుజూర్నగర్ నందు హుజూర్నగర్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి భూక్య నాయక్ మాట్లాడుతూ రేపటి భావి భవిష్యత్తు తరానికి ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, ఈ డిజిటలైజేషన్ యుగములో విద్యార్థిని ఎంతో గొప్పగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలియజేశారు అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులను శాలువా మెమెంటో పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లావణ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, పెనుగొండ శ్రీనివాస్, గెజిటెడ్



ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాస్ రెడ్డి, దాడి నర్సిరెడ్డి, జహర్ అలం, మఠంపల్లి మండల విద్యాధికారి వెంకటాచారి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంకతి అప్పయ్య వేముల శ్రీనివాస్ రాజశేఖర్ రెడ్డి అత్తి వెంకటేశ్వర్లు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు

# పేద ఆర్యవైశ్య మహిళ చంద్రకళకు ఆర్థిక సాయం

నేరేడుచర్ల, 16/నిజం చెపుతాం న్యూస్: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా,వాసవి క్లబ్స్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో నాల్లం చంద్రకళ ఆర్యవైశ్యులైన ఒక ఆడపడుచు ఆర్థిక పరిస్థితి బాగలేక భర్త లేనందున దాతల సహకారంతో దాదాపు 7000/- రూపాయలతో మంగళవారం నాలుగుహాటైర్లు గల తోపుడు బండి చంద్రకళకు అందించటం జరిగింది పండ్ల వ్యాపారం చేసుకొని బతుకు తెరువు కోసం కష్టపడుతుంది సేవా కమిటీ క్లబ్ కమిటీ సభ్యులు చంద్రకళకు సాయం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల నాయకులు రాచకొండ శ్రీనివాసరావు వాసవి క్లబ్ జిల్లా జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, గేల్లి




లక్ష్మీనరసింహారావు ,గరిణెజ్యోతి, ఊట్కూరు నటరాజ్ ఉప్పల పుల్లయ్య చెరుకు రాము జిగిని సురేష్ నీలా శ్రీనివాస్ రాచకొండ సురేష్ గుంటూరు శ్రీనివాస్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ వాసవి క్లబ్స్.నేరేడుచర్ల సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ఎల్ఈడీ లైట్స్ అందజేత

గరిడేపల్లి సెప్టెంబర్ 16(నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో మాజీ సర్పంచ్ కుసుమ వెంకటమ్మ శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పట్ల తన కృతనిశ్చయాన్ని మరోసారి చాటుకున్నారు. పదవులు అవసరం లేకుండానే గ్రామాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో, సొంత ఖర్చుతో 50 ఎల్ఈడీ లైట్లు కొనుగోలు చేసి గ్రామ కార్యదర్శి బాలాజీకి అందజేశారు. తన సర్పంచ్ పదవిలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, చిన్న గ్రామ పంచాయతీ అయినా పంచాయతీ భవనం నిర్మాణం జరిపి గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపించానని తెలిపారు. గ్రామంపై ఉన్న అభిమానంతో ఇప్పుడు ఎల్ఈడీ లైట్లు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. అచ్చయ్య, జి. జానకిరాములు, జె. బిక్షం, జె. సైదులు, పి. గోపిరెడ్డి, వై. పిచ్చిరెడ్డి, కె. వెంకట్రెడ్డి, టీ. సుధాకర్, కె. సందీప్ రెడ్డి, జి. శ్రీకాంత్, ఎం. ప్రభాకర్ రెడ్డి, వై. రాంరెడ్డి, కె. శ్రీనివాస్ రెడ్డి, వై. సైదిరెడ్డి, వై.




రామలక్ష్మయ్య, కె. శ్రీనివాసరెడ్డితో పాటు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి అభిషేకం

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 16 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములు ఈరోజు చైత్ర పాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతం అభిషేకం 108 తమలపాకులు చే ఆకు పూజ గంధము సింధూరం పానకం వడపప్పు పండ్లు నారికేళం పులిహోర వడమల ప్రసాద నివేదాలతో పూలదండ అలంకరణ సాహితి పూజ కార్యక్రమం మంగళవారం సమయం ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి బూరుగడ్డ వాస్తవ్యులు హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ్ కుమార్ రాధిక దంపతులు చేయించినారు ఈ కార్యక్రమానికి సహకరించిన వారు కర్నాటి శ్రీనివాస్ పద్మావతి దంపతులు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య ధర్మకర్తలు గంధం అంజయ్య తిపిరి శెట్టి హరీష్ కుమార్ వేముల నరసింహారావు కోలా కృష్ణ ప్రసాద్ పెనుబల్లి హనుమంతరావు మేరుగా కవిత మరియు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ



లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడం బై హరీష్ కుమార్ ఆచార్యులు శ్రీనివాసచార్యులు చరణ్ సురభి సైదులు మేకపోతుల వెంకటేశ్వర్లు కిషోర్ సంజీవ్ అనసూయమ్మ పుష్ప అరుణమ్మ కావ్య పద్మావతి శాంతమ్మ మరియు ఆలయ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్16,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధి సర్వైల్ గ్రామానికి చెందిన బోయ సత్తయ్య,తండ్రి లచ్చయ్య అతను తన గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు,(బెల్ట్ షాప్) నిర్వహిస్తూ పోలీసులకు దొరికాడు.అట్టి కేసులో నారాయణపురం పోలీసు వారు విచారణ జరిపి కోర్ట్ నందు చార్జిషీట్ దాఖలు చేశారు.ఈ కేసులో బోయ



సత్తయ్య,కోర్ట్ వాయిదాలకు వెళ్లకుండా తరచూ గైర్హాజరు అవుతుండటంతో చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి,వారెంట్ జారీ చేశారు.వారెంట్ పై సత్యం ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా అతనిని చౌటుప్పల్ కోర్ట్ జడ్జి రిమాండ్ పై నల్గొండ జిల్లా జైలుకి పంపించారు.ఈ విషయాన్ని సంస్థాన్ నారాయణ పురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగన్ పత్రిక ముఖంగా తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**- ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్**

సంస్థాన్ నారాయణపురం,పుట్టపాక,సెప్టెంబర్ 16,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పుట్టపాక గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు పానుగంటి క్రాంతి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ ఎల్ వి,భాస్కర్ ఫౌండేషన్ ద్వారా ఇరుగు దిండ్ల ఆశోక్ వారికి 75 కేజీల బియ్యం ఐదు కేజీల నూనె సహాయంగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కానీ నియోజకవర్గంలో కానీ పేదవారికి ఆపద ఉంది అంటే అక్కడ ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ కచ్చితంగా ఉంటుందని ఈ సందర్భంగా వారు చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి



ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్ కుమార్,బండమీది రాజు,ఈదుల రాకేష్,శంకర్,సునీల్, భాస్కర్,పరశురాం,తదితరులు, పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం అందించాలి

**- భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కోదాడ, సెప్టెంబర్ 16 ( నిజం చెపుతాం )కమ్యూనిస్టులు సమాజంలో అంతర్భాగమని వారి పోరాట ఫలితంగానే అనేక సంస్కరణలు అనేక పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని అందువల్ల వారు ప్రభుత్వానికి నిర్మాణ సహకారం అందించాలని భారీ నీటిపారు శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కోదాడలోని కాశి నాథం ఫంక్షన్ హాల్ లో జరిగిన మాజీ పార్లమెంటు సభ్యుడు దివంగత సిపిఐ అగ్రనాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక ఎత్తిపోతల పథకాలను నిర్వహించాలని దశాబ్దాల తరబడి కమ్యూనిస్టులు చేస్తున్న పోరాట ఫలితంగానే జిల్లావ్యాప్తంగా అనేక లిఫ్ట్ పథకాలు రైతాంగానికి అందుబాటులోకి వచ్చాయని ఇవ్వాళ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులపై భారం పడకుండా ప్రభుత్వమే లిఫ్టులు నిర్వహిస్తుందని ఆయన గుర్తు చేశాం.కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలు తనకు రెండు కళ్లలాంటివని వాటి అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర లోనే ఈ రెండు నియోజకవర్గాలని అభివృద్ధి పదంలో ముందు ఉంచుతానని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు.సి పిఐ పార్టీ జాతీయ కమిటీ సభ్యుడు మునుగోడు మాజీ శాసనసభ్యులు సూర్యాపేట జిల్లా సిపిఐ ఇన్చార్జి పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ... సురవరం సుధాకర్ రెడ్డి గారి జీవితం అత్యంత ఆదర్శనీయమని ఆయన ఆదర్శకమ్యూనిస్టు అని తన యావత్ జీవితం కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం అంకితం చేశాడని పేద మధ్యతరగతి ప్రజల కోసం రైతాంగం వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం తప్పించేవారని ఆయన మననం చేసుకున్నారు.సమావేశానికి జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికట్టు సత్యం, గన్నా చంద్రశేఖర్,ఎమ్మెల్సీ శంకర్






నాయక్,బొమ్మగాని ప్రభాకర్, మేకల శ్రీనివాసరావు బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు,డి ధనుంజయ నాయుడు, పుస్తెల సృజన, మండల వెంకటేశ్వర్లు సాయబెల్లి యల్లావుల రాములు, పుస్తెల నారాయణరెడ్డి, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు దేవరం మల్లీశ్వరి, బద్దం భద్ర రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, ఎస్.కె లతీఫ్, కొప్పోజు సూర్యనారాయణ,రెమిడాల రాజు, కొండ కోటయ్య, చిలక రాజు శ్రీను ఉప్పతల కోటమ్మ, పిల్లుట్ల కనకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ సానుభూతి సహాయం

ఆలేరు సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోటూరు నరసమ్మ,జల్లి గౌరమ్మ,బైరి రాజమ్మ కుటుంబాలను ప్రభుత్వం విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత లు పరామర్శించారు.ఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చనిపోయిన ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి,ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎజాస్,పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,12వ వార్డు మాజీ కౌన్సిలర్ అభ్యర్థి మల్లెల శ్రీకాంత్,నాయకులు కొన్నే మల్లేష్,జూకంటి సంపత్,2వ వార్డు ఇంచార్జ్ కలకుంట్ల



లోకేష్,జల్లి నాగరాజు,7వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ కాసుల భాస్కర్,బరిగె శ్రీనివాస్,ఎండి.జావిద్,గడ్డమీది సాయినాథ్,రేగు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మండలంలో రైతాంగ పోరాట అమరుల స్మరణ

ఆలేరు సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) ఆలేరు మండలంలోని గుండ్లగూడెం,పటేల్ గూడెం,శ్రీనివాసపురం,కొలనుపాక గ్రామాల్లో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరులను సిపిఎం పార్టీ స్మరించింది.మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పాల్గొని ప్రసంగించారు.ఆలేరు ప్రాంతం సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిందని,భూమి,భుక్తి,వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు బాంధూకులు ఎత్తుకున్నారని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా అమరుల స్థూపాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, %వీ:నా%. ఇక్బాలు, గడ్డం వెంకటేష్, జూకంటి పౌల్, నల్లమాస



తులసయ్య, ఈర్లపల్లి ముత్యాలు, మోరిగాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదు

**- మాజీ సర్పంచ్ ఎంపీటీసీ గోపిరెడ్డి**

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 16 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఈరోజు ఎస్సీ వాళ్ళు మెయిన్ రోడ్డు సిసి పోయవద్దు అని రోడ్డుకు అడ్డంగా కూర్చొని నిరసన తెలియజేసినారు వారు మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన నిధులను ఎస్సీ వాళ్ళ రోడ్లు వేయకుండా మెయిన్ రోడ్డు వేయటం ఏమిటని కాంట్రాక్టర్ ను నిలా తీసినారు కాంట్రాక్టర్ మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డికి విషయం చెప్పి వాళ్ళు రమ్మని ఆందోళనకారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి వారు మాట్లాడుతూ నీటిపారుదల మరియు సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు హుజూర్నగర్ అభివృద్ధి ప్రదాత ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు లో కోటి 5 లక్షలు వేపాలసింగారానికి ఇచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎస్సీ సబ్ ప్లాన్ కింద సిసి రోడ్లకు 80 లక్షలు రూపాయలు ఎస్సీ కమిటీ హాల్ 15 లక్షలు స్మశాన వాటికకు 10 లక్షలు. మరియు ఇందిరమ్మ ఇల్లు 277 ఇచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తుంటే చూసి మీరు అడ్డుపడటం మంచిది కాదు హుజూర్నగర్



నియోజకవర్గం లోని ఏ గ్రామానికి ఇవ్వనిధులు మన గ్రామానికి ఇచ్చి సింగారాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తుంటే మీరు అభివృద్ధిని అడ్డుకోవడం మంచిది కాదు అన్నారు అర్జునవాడలోని బజార్లు పెద్దగా లేకపోవడం వల్ల ఈ ఐజాక్ బజార్లు తిరగదు కాబట్టి మనుషులతో సీసీ రోడ్డు నిర్మిస్తాము ఈ నిధులు అయిపోగానే మరల మరిన్ని నిధులు తీసుకొచ్చి మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తావు కాబట్టి ఎవరైనా అభివృద్ధిలో అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదు

# తూరంగి ఇంటి పన్నుల అవకతవకలపై దర్యాప్తు ఎప్పుడు?

**- మాజీ ఎంపిటిసి త్రిమూర్తులు.**

కాకినాడ రూరల్, సెప్టెంబర్ 16 (నిజం ప్రతినిధి):కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల వసూల్లో అవకతవకలు జరిగాయని పత్రికలలో కథనాలపై గత మే నెలలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ ఫిర్యాదు చేశారు. ఐతే నేటికీ నాలుగు నెలలు కావస్తున్నా జిల్లా పంచాయితీ అధికారి ఎటువంటి దర్యాప్తు చేయకుండా కాలయాపన చేస్తున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు. పంచాయతీరాజ్ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ తన శాఖలో అవినీతి అధికారులకు తావు లేదని స్పష్టంగా చెబుతున్నా, కాకినాడ జిల్లా పంచాయతీ అధికారి ఈ మేరకు చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారు. ఇప్పటికైనా తూరంగిలో ఇంటి పన్నుల విషయంలో జరిగిన అవకతవకలపై సత్వరం దర్యాప్తు జరిపించి సంబంధిత



బాధ్యులపై చర్యలు తీసుకుని లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలని తూరంగి జనసేన నాయకులు, మాజీ ఎంపీటీసీ వాసంశెట్టి త్రిమూర్తులు పత్రికముఖంగా విజ్ఞప్తి చేశారు.

# గ్రూప్ 1 పరీక్షల అవకతవకలపై సీబీఐతో విచారణ చేయించాలి

**-బీఆర్ఎస్ నాయకుడు కర్రె చంద్రశేఖర్**

యాదగిరిగుట్ట,సెప్టెంబర్16(నిజంచెపుతాం) గ్రూప్- 1 పరీక్షలలో చోటు చేసుకున్న అవకతవకలపై సీబీఐ తో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ మండల నాయకుడు కర్రె చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం మల్లాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే స్కాముల ప్రభుత్వమని మరోసారి రుజువైందని విమర్శించారు. రాష్ట్ర హైకోర్టు గ్రూప్ 1 పరీక్షలో అనేక అవకతవకలు జరిగాయని స్పష్టం చేసిందని, ఒక్కో పోస్టును రూ.3 నుంచి 5 కోట్ల కు అమ్ముకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయని,ఏ ఒక్క వర్గానికి న్యాయం చేసినట్టుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేదన్నారు. రైతులకు యూరియా దొరకడం లేదని,అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు సరైన వైద్యం అందించకుండా ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్ పెట్టారని,ఏండ్ల



తరబడి కష్టపడి చదివి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నిరుద్యోగ విద్యార్థులకు మరియు రైతులకు క్షమాపణలు చెప్పి సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్,ఒగ్గు ఉపేందర్,కర్రె లింగస్వామి, చింటూతదితరులు పాల్గొన్నారు.

# జిల్లా,మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా అభినందన సభ



**- ఎం ఈ ఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో..**

**- ఏఐఎంఈఎఫ్ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం (సోమవారం) రాత్రి వనపర్తి టి. ఎన్.జి.ఓ. భవనంలో జరిగింది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బొరెల్లి వెంకటయ్య అధ్యక్షత వహించారు.ఎ.ఐ.ఎం.ఈ.ఎఫ్. ఉపాధ్యక్షులు శ్రీ గద్వాల కృష్ణ ప్రధాన అతిథిగా, జె.వి.వి. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రవీణ్ కుమార్ గౌరవ అతిథిగా హాజరై ఉపాధ్యాయులను సత్కరించారు.ఈ సందర్భంగా సత్కరించబడిన వారుజిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు శ్రీమతి డి. అనిత,శ్రీమతి బొరెల్లి అంజనమ్మ,చిన్నస్వామిమండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు శ్రీమతి నవనీత,అశ్విని,గోవర్ధన్ని,బయోసైన్స్ విభాగంలో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన శ్రీ రాధాకృష్ణ,వనపర్తి జి.జె.సి.లో ఇంగ్లీష్ జూనియర్ లెక్చరర్‌గా నియమితులైన రమేశ్లను కూడా కమిటీ సత్కరించింది.ఈ సమావేశంలో కేశపగ కేశవులు(ఎం.ఆర్.పి.ఎస్.), శ్రీ టి. శివన్, శ్రీ కొప్పునూరు వెంకటస్వామి, శ్రీ ఎం. సురేశ్, శ్రీ పరమేశ్వర్, శ్రీ మన్నెం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని వెలిబుచ్చుతూ, స్ఫూర్తిదాయక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



## చిర్కపల్లి గ్రామ గణేష్ యూత్ సభ్యులను సన్మానించిన ఎస్పీ..




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) నేడు వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఏదుల మండలం లో చీర్కపల్లి గ్రామంలో గణేష్ యూత్ సభ్యులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గారు పిలిపించి మట్టి విగ్రహాలు పెట్టినందుకు ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగించాలని గణేష్ కమిటీ సభ్యులను కండువాలతో సన్మానం చేసి అభినందించడం జరిగింది.కమిటీ సభ్యులు జి.రాములు కర్ణాకర్ సాగర్, తిరుపతయ్య, జి.కురుమయ్య పాల్గొనడం జరిగింది.

## జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక అయిన చీర్కపల్లి విద్యార్థి..



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) నేడు 16-09-2025 న మండల స్థాయి లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఆటల పోటిల్లో,ఏదుల మండలం లో అండర్ -14 కబ్బాడి విభాగంలో యుపిఎస్ చీర్కపల్లి పాఠశాల విద్యార్థులు దొడ్ల జగదీశ్వర్, బి. శశికిరణ్ 7వ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కి ఎంపిక అయినా విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## స్కూల్ ఆయాలకు అలియన్స్ క్లబ్ ఆఫ్ దసరా కనుక




ఇల్లంతకుంట సెప్టెంబర్ 16(నిజం చెపుతాం) ఇల్లంతకుంట దసరా కనుక సందర్భంగా శ్రీవాణి స్కూల్ ఇల్లంతకుంట ఆయాలకు దసరా కానుక గా ప్రముఖ జ్యోతిషులు అలియన్స్ క్లబ్ ఆఫ్ మండల అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ కుమార్ చీరలు అందచేశారు.ఈ కార్యక్రమం లో అల్లాడి సంగీత చిరంజీవి ఆరాధ్య స్కూల్ ప్రిన్సిపాల్ బొంగోని సత్యనారాయణ ,ప్రముఖ ఫార్మా డిస్ట్రిబ్యూటర్ కొంజర్ల మహేష్ శ్రీవాణి స్కూల్ ఆయాలు పాల్గొన్నారు

## ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఇల్లంతకుంట సెప్టెంబర్ 16(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా డాక్టర్ రజిత ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు అరికట్టడంలో భాగంగా గాలిపల్లి పల్లె దవాఖాన/ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ఆధ్వర్యంలో కేసన్నపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి శిబిరంలో 64 మంది చేకపు చేసుకున్నారు అందులో 4 ఫీవర్ కేసులకి ఆర్ డి టి మలేరియా టెస్ట్ చేయడం జరిగింది మిగిలిన వారందరికీ బి పి, షుగర్ పరీక్షలు చేసి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పల్లె దవాఖాన వైద్యాధికారి మాట్లాడుతూ గాలిపల్లి పల్లె దవాఖాన పరిధిలోని 5 గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి వ్యక్తిగత శుభ్రత పాటించాలి అని అన్నారు




ఈకార్యక్రమంలోడాక్టర్ కట్ట రమేష్ ,ఏ ఎన్ ఎం కవిత,ఆశాలు రుజన, లక్ష్మి, సరిత, ప్రజలు, మిగతా వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



ఇల్లంతకుంట సెప్టెంబర్ 16(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లె, గొల్లపల్లె గ్రామాలలో వివిధ అనారోగ్య సమస్యలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మేన్ సిద్దం వేణు ,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చెరుకుపెల్లి రాజిరెడ్డి ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ పుట్టి నరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట సెప్టెంబర్ 16(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రియతమ నాయకులు నరేంద్ర మోడీ 75 వ పుట్టి నరోజు సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించబోతున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని విన్నవించారు. నరేంద్ర మోడీ దేశమాత సేవలో ఆయురారోగ్యాలతో ఉ




ండాలని రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. చేసే రక్తదానమే రేపటి రోజున ప్రాణదానం అని అన్నారు. నరేంద్ర మోడీ అభిమానులు మండల ప్రజలందరూ రక్తదాన శిబిరం లో పాలు పంచుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొలనురు ముత్తక్క,మేకల మల్లేశం,నాగసముద్రాల సంతోష్, పినకాసి అనిల్, తుమ్మనపల్లి కమలాకర్ రావు పాల్గొన్నారు

## ఆలయ ఉండిని పగులగొట్టి నగదు దొంగిలించిన దుండగులు



జడ్చర్ల సెప్టెంబర్ 16 (నిజం చెపుతాం) మండలం పరిధిలోని నెక్కొండ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గుట్టపై ఉన్న ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఉండి పగులగొట్టి నగదు దోచుకుని వెళ్లిన ఘటన గ్రామంలో చోటుచేసుకుంది అక్కడి పరిస్థితి చూసి గమనించిన గ్రామస్తులు స్థానిక జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ఖాదర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని గ్రామస్తులకు తెలిపారు.

## కుంగిన కల్వర్టును సందర్శించిన పంచాయతీ రాజ్ అధికారులు.



బయ్యారం:సెప్టెంబర్.16.(నిజం చెపుతాం)మండలంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు భీమ్లాతండా కంబాలపల్లి వెళ్లే మార్గమధ్యలో కొత్తూరు సమీపంలో ఉన్న కల్వర్ట్ రోడ్డు భూమిలోకి పూర్తిగా కుంగిపోయింది. దీంతో అటువైపు వెళ్లే పలు గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి.సంఘటన ప్రాంతాన్ని మంగళవారం పంచాయతీరాజ్ ఈఈ విద్యాసాగర్,డిఈ వాసు,ఏఈ అనిల్ పరిశీలించి మరమ్మతులు సత్వరమే చేపట్టి వాహనాల రాక పోకలకు అంతరాయం లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి,రమేష్,బిక్షం,భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీల రథసారథి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

### - బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 16(నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ రథసారధి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని మండల, పట్టణ నాయకులు కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో డ్యాగల శ్రీనివాస్ ముందుండి కీలక పాత్ర పోషించిన నాయకుడు అని కొనియాడారు. గత 15 ఏళ్లుగా బీసీ సంక్షేమ సంఘంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ, ప్రస్తుతం జిల్లా అధ్యక్షునిగా, నియోజకవర్గ ఇంచార్జ్గా బీసీ కులాల ఐక్యత కోసం, బహుజనుల బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.జన్మదిన సందర్భంగా వరంగల్ జిల్లా ప్రజల తరఫున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, నాయకులు మేరుగు శంకర్ లింగం, బర్ల యాకయ్య, మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, గాండ్ల శ్రీనివాస్, గుండు బాబ్జీ, కర్రి శివాజీ, నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, గోపగాని నాగరాజు గౌడ్, కడారి సురేష్ యాదవ్, మట్ట రమేష్ యాదవ్, చామంతుల రమేష్, బోనగిరి శరత్, శీరంశెట్టి రాజేందర్ పెరక, బొల్లపెల్లి రుత్విక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే నాయకులు సంకటి శ్రీనివాస్ గౌడ్, కొలిపాక సుధాకర్, సాంబయ్య, మోకిడే శ్రీకాంత్, గుండెబోయిన అనిల్ యాదవ్, గాదం అనిల్ యాదవ్, అలువాల చక్రపాణి, వేముల రాజు, ఈసంపెల్లి సురేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం కారణంగా గుండెంగ గ్రామపంచాయతీ సిబ్బంది మృతి

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 16 నిజం చెబుతాం గూడూరు మండలం గుండెంగ గ్రామంలో ఎర్ర యాకయ్య అలియాస్ ఎర్రబెల్లి కరుణాకర్ గ్రామ సిబ్బంది అనారోగ్యం కారణంగ మరణించడం జరిగింది, దళిత నిరుపేద కుటుంబంలో జన్మించి నిత్యం తన సర్వస్వం గ్రామానికి గ్రామపంచాయతీ పనులకు గ్రామ ప్రజలకు తన పనిని అంకితం చేస్తూ అనారోగ్యం



కారణంగా మరణించడంతో గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి లో ఉన్నారు ఇతనికి భార్య మమత కుమారుడు కార్తీక్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు కూతురు హేమలత పదవ తరగతి చదువుతుంది, దళిత నిరుపేద కుటుంబంలో పుట్టినటువంటి ఈ కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకోవాలని గూడూరు మండల ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు కందిక శంకర్ పత్రికా ముఖంగా తెలియపరిచారు.

## పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు యూరియా ఇవ్వాలి

### -బాలాజీ పేట రైతులు తాసిశీల్దార్ కి వినతి పత్రం.



బయ్యారం:సెప్టెంబర్.16.(నిజం చెపుతాం)బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో గిరిజనేతర, గిరిజన రైతులకు అనేక మందికి సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేవని సొసైటీ నిర్వాహకులు,వ్యవసాయ అధికారులు, పట్టా పుస్తకం లేని రైతులకు యూరియా ఇవ్వడం లేదని బాలాజీ పేట రైతులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.పట్టాదారు పాస్ పుస్తకాలు లేకుండా యూరియా పంపిణీ చేయాలని తమ పంటలను కాపాడాలని తాహశీల్దార్ నాగరాజును వేడుకున్నారు.అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్,కోడి శ్రీనివాస్,గుండ గాని రామనాథం,మాజీ సర్పంచ్ లకవత్ వెంకన్న,గండు సత్యం,ఆకుల శ్రీనివాస్,వేల్పుల యాలాద్రి,గండు పెద్ద శీను,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ను విద్రోహ దినంగా పాటించాలి





తొర్రూరు సెప్టెంబర్ 16(నిజం చెప్పుతాం) 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచనా,విముక్తి కాదని.. విద్రోహ దినంగా పాటించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తొర్రూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న అన్నారు.మంగళవారం న్యూడెమోక్రసీ తొర్రూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం నెత్తురు చిందిన చరిత్ర మహత్తర తెలంగాణ సాయుధ పోరాటానిదని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా తెలంగాణలో 3 వేల గ్రామాలు విముక్తిని పొందాయని,10 లక్షల ఎకరాల భూములను నిరుపేద ప్రజలు దున్నుకున్నారని తెలిపారు.పోరాటంలో వేలాది మంది ఉద్యమకారులను తమ కర్కశ మరతుపాకులతో కాల్చి వేసిందన్నారు.తెలంగాణ మట్టి మొత్తం నెత్తుటి ముద్దయ్యిందని అన్నారు.కానీ నాటి వీరోచిత పోరాటానికి తిలోదకాలిచ్చి కొంత మంది ఉద్యమకారులు తెలంగాణకు విమోచన వచ్చిందని, విముక్తి లభించిందని వక్రభాష్యాలు చెబుతున్నారని,మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను నిర్మించుకున్న నేడు దోపిడీకి గురవుతునే వున్నాయని,నాడు పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు దొరల పాలైందన్నారు. నాడు కొట్లాడి సాధించుకున్న 10 లక్షల ఎకరాల భూములు తిరిగి దొరల పాలవుతుందన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు పాలనకు తెరలేపిందని,బీజేపీ,ఆర్ఆర్ఎస్ ఈ పోరాటాన్ని హిందూ-ముస్లింల మధ్య జరిగిన మత యుద్ధంగా చరిత్రను తప్పుగా చూపిస్తోందని, మతోన్మాద శక్తులు చేసే ఈ దుష్ప్రచారాన్ని నేటి తెలంగాణ ప్రజలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామికవాదులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు ఆశోద యాకు, మంగీలాల్, శ్రీను, చంద్రు, వెంకన్న, సరిరామ్, మల్లికార్జున, వెంకటస్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### -ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోను డే వేడుకలు




తొర్రూరు సెప్టెంబర్ 16 (నిజం చెప్పుతాం)పర్యావరణ పరిరక్షణ సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యత అని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ వాసం శ్రీనివాస్ తెలిపారు. ప్రపంచ ఓజోన్ డే కార్యక్రమాన్ని మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాలుష్యం నానాటికి పెరిగిపోతున్నడంతో ఓజోన్ పొర క్రమక్రమంగా దెబ్బతింటుందన్నారు. ఏసీలు రిఫ్రిజిరేటర్ల నుంచి వెలుపడే క్లోరో ఫ్లోరో కార్బన్లతో ఓజోన్ పొర మరింత సన్నగిల్లుతుంది అన్నారు. ఓజోన్ పోరకు రంధ్రాలు ఏర్పడితే సూర్యుడి నుంచి వెలుపడే అతినీలవోయిత కిరణాలు నేరుగా భూమి పడి జంతువులకు మానవులకు మొక్కలకు ఎంతో నష్టం వాటిల్లుతున్నారు. తద్వారా మానవాళి మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందన్నారు. దీనిని అధిగమించడానికి విరివిగా మొక్కలు నాటిని వాటితో సంరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం కెరియర్ గైడెన్స్ పై పిపిటి ద్వారా విద్యార్థులకు పలు సలహాలు సూచనలు అందించారు. చదువుకున్న వయసులో జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి. శాంతి కుమార్, డాక్టర్ అంజుమ్ ఆరా, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ సుజాత, రవీందర్ రెడ్డి, డాక్టర్ సునీల్, శ్రీనివాస్, కృష్ణవేణి, వెంకన్న అధ్యాపక ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓజీ.. గన్స్ ఎన్ రోజెస్

పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తు న్న చిత్రం 'ఓజీ'. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నా రు. పవన్ కళ్యాణ్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాశ్ రాజ్, శ్రియారెడ్డి వంటి అద్భుతమైన తారాగణం ఉంది. సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా నుంచి తాజాగా మేకర్స్ 'గన్స్ ఎన్ రోజెస్' అనే గీతాన్ని విడుదల చేశారు. తమన్ ఎస్ స్వరపరిచిన ఈ పాట, శ్రోతలను అలరిస్తోంది. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: రవి కె చంద్రన్, మనోజ్ పరమహంసబీ కూర్పు: నవీన్ నూలి.



# ఆ బ్రోతల్ సర్వెంట్ మాటలు కదిలించాయి

రోజుకు ముప్పు నలభై మందితో పడుకోవాలి. ఎందుకంటే ఒక్కరితో పడుకుంటే ఇచ్చే కూలి కేవలం ఒక్క డాలర్ మాత్రమే' అంటూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవం గురించి చెప్తూ బాధపడిపోయింది మృణాల్ ఠాకూర్. తొలుత సీరియల్స్‌లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మృణాల్.. ఆ తర్వాత 'లవ్ సోనియా' అనే చిత్రంతో బిగ్‌స్క్రీన్‌కు పరిచయమై, ఇప్పుడు ఇండస్ట్రీలో ఓ వెలుగు వెలుగుతోంది. ఇటీవల ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ భామ తన తొలిచిత్రం సమయంలో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని పంచుకుంది. "నా మొదటి సినిమాలో నేను బ్రోతల్ సర్వెంట్‌గా కనిపించాను. ఆ సమయంలో ఆ సినిమా కథకు సం బంధించిన వ్యక్తిని కలిశాను. అలాంటి నేపథ్యం ఉన్నవారిని కూడా కొందరిని కలువాల్సి వచ్చింది. అప్పుడు ఓ సెక్స్ వర్కర్ జీవితం గురించి వింటే కన్నీళ్లు ఆగలేదు. ఆ సెక్స్ వర్కర్ ఇల్లు చిన్నగా ఉండటంతో భర్త, పిల్లలు బెడ్ కింద పడుకుంటే.. అదే టైమ్‌లో ఆమె మరొకరితో బెడ్ మీద సర్వీస్ చేసేదట. 'కష్టాల్లో ఉన్నప్పుడు నన్ను ఎవరూ ఆదుకోలేదు. మనల్ని మనమే కాపాడుకోవాలి' అని ఆ వేశ్య చెప్పింది. జ్వరం.. పీరియడ్స్.. ఇలా ఏ పరిస్థితుల్లో ఉన్నా సర్వీ స్ ఇవ్వాల్సి వచ్చేది. ఒక్కరితో పడుకుంటే వచ్చే కూలీ కేవలం ఒక్క డాలర్ మాత్రమే. అందుకే రోజుకు దాదాపు ముప్పు నలభై మందితో పడుకోవాలి అని ఆ సెక్స్ వర్కర్ చెప్తుంటే ఏడ్చే శాను" అని తెలిపింది.

# ఆ టైమ్ లో నాకు ధైర్యం సరిపోలేదు మీనా: జగపతిబాబు

జీ తెలుగులో ఇప్పుడు 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షో దూసుకుపోతోంది. జగపతిబాబు హోస్ట్ గా వ్యవహరిస్తున్న ఈ టాక్ షోకి ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. జగపతిబాబు వంటి ముక్కుసూటి మనిషిని .. దాపరికం తెలియని వ్యక్తిని వ్యాఖ్యాతగా ఎంచుకోవడం, ఈ షోను డిజైన్ చేసిన తీరు మంచి మార్కులు కొట్టేసింది. ఈ షోలో మీనాతో ఆయన మాట్లాడిన మాటలు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యాయి. జగపతిబాబు – మీనా కొన్ని సినిమాలలో కలిసి నటించారు. అందువలన వాళ్లిద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఆ చనువుతోనే ఆయన ఆమెతో మాట్లాడారు. మీనా భర్తను కోల్పోవడం గురించి జగపతిబాబు ప్రస్తావిస్తూ, ఆ సమయంలో తాను రాలేకపోయినందుకు సారీ చెప్పారు. ఆమె ముఖం చూడటానికి తనకి ధైర్యం సరిపోలేదనీ, అందువల్లనే తాను రాలేకపోయానని అన్నారు. అందుకు మీనా స్పందిస్తూ .. "తాను చాలా దుఃఖంలో ఉన్న సమయంలో తన స్నేహితులు అండగా నిలిచారనీ, బాధపడుతూ ఇంట్లో కూర్చోవద్దని చెప్పి బయట ప్రపంచంలోకి తీసుకుని వచ్చారని చెప్పారు. అయితే కొన్ని యూట్యూబ్ చానల్స్ వారు తనకి రెండో పెళ్లి అంటూ తమకి తోచింది రాసేయడం చాలా బాధ కలిగించిందనీ, అంత అసహ్యంగా ఎలా రాయగలిగారని అనిపించిందని అన్నారు. కొంతమంది అదే పనిలో ఉంటారనీ, అలాంటి మాటలను పట్టించుకోవలసిన అవసరం లేదని జగపతిబాబు చెప్పారు.




# కొత్తగుందే పాత లోకమంతా..

ధనుష్ హీరో, డైరెక్టర్ గా రూపొందుతున్న చిత్రం 'ఇడ్లీ కొట్టు'. నిత్యా మీనన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అరుణ్ విజయ్, షాలిని పాండే, సత్యరాజ్, రాజ్కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. డాన్ పిక్చర్స్, వండర్బార్ ఫిలమ్స్ బ్యానర్స్ పై ఆకాశ్ భాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ 'కొత్తగుందే' సాంగ్ రిలీజ్ చేశారు. జివి ప్రకాశ్ కుమార్ ఈ సాంగ్ ని ఫీల్ గుడ్ మెలోడీ గా కంపోజ్ చేశారు. సింగర్స్ కృష్ణ తేజస్వి, శ్వేతా మోహన్ వోకల్స్ సాంగ్ కి మరింత మెలోడీ వైబ్ ని తీసుకొచ్చాయి. సామ్రాట్ నాయుడు ఆకట్టుకునే లిరిక్స్ అందించారు. 'కొత్తగుందే పాత లోకమంతా..' అంటూ సాగే ఈ పాటలో ధనుష్, నిత్యా మీనన్ కెమిస్ట్రీ చాల బ్యూటీఫుల్ గా వుంది. శ్రీ వేదాక్షర మూవీస్ బ్యానర్ ద్వారా నిర్మాత రామారావు చింతపల్లి తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. అక్టోబర్ 1న రిలీజ్ కానున్న ఈ చిత్రానికి కిరణ్ కౌశిక్ డీవోపీ గా, ప్రసన్న జీకే ఎడిటర్ గా, జాకీ ప్రొడక్షన్ డిజైనర్ గా, పనిచేస్తున్నారు. పీటర్ హెయిన్ మాస్టర్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు.



# పిల్లలకు పేరెంట్స్ స్వేచ్ఛనివ్వాలి

ప్రపంచ వ్యాప్తంగా 70 నగరాలు, వేల మంది యంగ్ ప్రొఫెషనల్స్ కలిసి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీలో భాగంగా యంగ్ ఇండియన్స్ ఆధ్వ ర్యంలో పిల్లలపై లైంగిక దాడికి వ్యతిరేక నినాదంతో 'అభయమ్ మసూమ్ సమ్మిట్' శనివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. భారత్ రైజింగ్, యంగ్ ఇండియన్స్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుప్రీమ్ హీరో సాయిదుర్గతేజ్, మంత్రి సీతక్క, యంగ్ ఇండియన్స్ కో చైర్మన్ భవిన్ పాండ్య, యంగ్ ఇండియన్స్ నేషనల్ చైర్మన్ తరంగ్ ఖురానా, సీఐఐ తెలంగాణ చైర్మన్ శివ ప్రసాద్‌రెడ్డి, జోత్స్నసింగ్ హాజరయ్యారు. సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ.. 'పిల్లల్ని మనమే కాపాడుకోవాలి. సోషల్ మీడియాలో పిల్లల మీద అబ్యూజ్ చేస్తూ కామెంట్లు పెడుతున్నారు. అవన్నీ చూస్తే నాకు చాలా బాధగా అనిపిస్తుంది. అందుకే నేను ఆ సమయంలో అలా రియా క్ట్ అయ్యాను. డార్క్ కామెడీ అంటూ పిచ్చి పిచ్చి కామెంట్లు చేస్తున్నారు.



# చిత్రీకరణకు సులభంగా అనుమతులు

రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణకు, సినిమా థియేటర్‌ల నిర్వహణకు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ సింగిల్ విండో ద్వారా పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్ రూపొందిస్తోందని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఈ వెబ్‌సైట్ 'ఫిలిమ్స్ ఇన్ తెలంగాణ'పై సోమవారం సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్‌-షాప్‌ను బేగంపేట్‌లోని టూరిజం ప్లాజాలో నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ మేనేగింగ్ డైరెక్టర్ సీహెచ్ ప్రియాంక, టూరిజం కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతితోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని రకాల చేయూతనిస్తున్నారని, ఈ సదావకాశాన్ని సినీ పరిశ్రమ పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు.

